నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 30-3-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:179 పేజీలు:6 వెల: రూ.1/-

చురక

స్కాముల దర్యాప్తులు సాగిపోతూ ఉంటయి నిరూపించలేక నిజం నీరుగారి పోతుంటయి.

కేసుల్లో కేంద్ర ప్రభుత కక్షపూరిత ప్రమేయం జీహుజూరంటే అవి జిందగంతా మాయం

–వేల్పుల నారాయణ

క్రిస్టియన్లందరికీ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 29:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని క్రైస్తవులందరికీ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవులు ఎంతో పవిత్రంగా భావించే గుడ్ ఫ్రైడేను క్రైస్తవ సోదరులు, సోదరీమణులు జరుపుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. యేసుక్రీస్తు త్యాగాల జ్ఞాపకంగా జరుపుకునే పండగ గుడ్ ఫ్రైడే అని గుర్తుచేశారు. యేసుక్రీస్తు మానవాళికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా ఉంటాడు. ఆయన బోధించిన సేవ, దయ, సౌభ్రాతృత్వంతో పాటు యేసుక్రీస్తు బోధించిన శాంతి, కరుణ సందేశాన్ని ప్రపంచం ఎప్పటికీ మరిచిపోదన్నారు.

తాను పుట్టింది, పెరిగింది, కాంగ్రెస్‌లోనే.. చనిపోయే వరకూ కాంగ్రెస్ లోనే..

- బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ, పార్టీ సెక్రటరీ జనరల్ కే. కేశవరావు

హైదరాబాద్ మార్చ్ 29 (ఎక్స్ ప్రెస్ న్యూ స్): సీఎం రేవంత్ రెడ్డి తో బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ, పార్టీ సెక్రటరీ జనరల్ కే. కేశవరావు భేటీ అయ్యారు. కేకే నిన్న బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పిన విషయం తెలిసిందే. చనిపోయే వరకూ కాంగ్రెస్ లోనే ఉంటానని కేకే తెలిపారు. రేపు ఆయన కాంగ్రెస్‌లో చేరనున్నారు. కేకే కాంగ్రెస్ పార్టీలో చేరనుండటంతో ఒక్కసారిగా రాష్ట్రంలో కలకలం ప్రారంభమైంది. ముందుగా ఆయన కుమార్తె విజయలక్ష్మి కాంగ్రెస్‌లో చేరతారని.. ఆమె చేరిన తర్వాత కేకే పార్టీ మారే అవకాశం ఉందంటూ తొలుత ప్రచారం జరిగింది. కానీ ఆమె కంటే ముందుగానే రేవంత్‌తో కేకే భేటీ అవడం గమనార్హం.

ఆయన ఆదేశాలతోనే పని చేశా: ఇన్‌స్పెక్టర్ కీలక సమాచారం

కాంగ్రెస్ లో చేరడంపై బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ, పార్టీ సెక్రటరీ జనరల్ కే. కేశవరావు కీలక తాజాగా ప్రకటన చేశారు. కాంగ్రెస్ తనకు సొంత ఇల్లులాంటిదని చెప్పారు. తీర్థయాత్రలకు వెళ్లిన వారు ఎప్పటికైనా ఇంటికే చేరుతారని.. తాను కూడా తన సొంత ఇల్లు కాంగ్రెస్‌లో చేరుతానని స్పష్టం చేశారు. 53ఏళ్లు కాంగ్రెస్‌లో పని చేశానని అన్నారు. బీఆర్ఎస్‌లో తాను పని చేసింది కేవలం పదేళ్లు మాత్రమేనని తెలిపారు. తెలంగాణ కోసమే బీఆర్ఎస్‌లో చేరానని అన్నారు. కాంగ్రెస్ పార్టీయే తెలంగాణ ఇచ్చిందన్నారు. తాను మొదటిసారి కాంగ్రెస్ రెండో ప్రాధాన్యత ఓట్లతోనే రాజ్యసభకు ఎన్నికయ్యానని కేశవరావు తేల్చిచెప్పారు.

కప్పదాట్లు, ద్రోహపు ఎత్తుగడలు ఏం చేయలేవు..

తాను పుట్టింది, పెరిగింది, కాంగ్రెస్‌లోనేనని... ఆ పార్టీలోనే చనిపోవాలని అనుకుంటున్నా నని చెప్పారు. తాను బీఆర్ఎస్‌కు ఇంకా రిజైన్ చేయలేదన్నారు. తన కూతురు కాంగ్రెస్‌లో చేరిన రోజు.. తాను ఆ పార్టీలో చేరట్లేదన్నారు. కాంగ్రెస్ లో చేరే తేదీ ఖరారు అయిన తర్వాత తానే చెబుతానని అన్నారు. తన కుమారుడు మాత్రం బీఆర్ఎస్‌లోనే ఉండాలని అనుకుంటున్నారన్నారు. మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరుతున్నారని కేశవరావు స్పష్టం చేశారు.

కేసీఆర్ చేసిన పాపాలే ఆయనకు చుట్టుకున్నాయి.. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 29:కేసీఆర్ చేసిన పాపాలే ఆయనకు చుట్టుకున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇంకా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట పేరును మార్చడమే కేసీఆర్ చేసిన మొదటి తప్పు అని అన్నారు. దేవుడి పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి సర్వనాశనం చేశారని దుయ్యబట్టారు.

కేసీఆర్ చేసిన పాపాల వల్ల కరువు వచ్చిందన్నారు. అలాగే యాదగిరి గుట్టలో భారీ స్కామ్ జరిగిందని మంత్రి ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత విచారణ చేస్తామని తెలిపారు. అంతేగాక యాదాద్రి పేరును మళ్లీ యాదగిరి గుట్టగా మారుస్తామని చెప్పారు. గేట్లు తెరవకముందే కాంగ్రెస్‌లోకి తోసుకుని వస్తున్నారని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పుకొచ్చారు. తెలంగాణ కోసం తప్ప ఎప్పుడూ పార్టీని వ్యతిరేకించలేదన్నారు. టికెట్ల విషయంలో తాను కలుగజేసుకోనని, పార్టీ టికెట్ ఇచ్చిన వాళ్ల కోసమే పనిచేస్తానని మంత్రి కోమటిరెడ్డి అన్నారు.

లోక్ సభ ఎన్నికల ముంగిట కాంగ్రెస్ లోకి పెరిగిన వలసల జోరు

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కె. కేశవరావు భేటీ
-బిఆర్ఎస్ సీనియర్ నేత కడియం శ్రీహరి ఇంటికి కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్ మార్చ్ 29 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);లోక్ సభ ఎన్నికల ముంగిట కాంగ్రెస్ లోకి వలసల జోరు పెరిగింది. కాంగ్రెస్ లో చేరుతున్నట్లు ప్రకటించిన బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కె. కేశవరావు శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. త్వరలో పార్టీలో చేరతానని కేకే చెప్పినట్లు తెలుస్తోంది. సోనియా గాంధీ సమక్షంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. కేక కు మార్తె, హైదరాబాద్ నగర మేయర్ విజయ లక్ష్మి కూడా తండ్రితోపాటే కాంగ్రెస్ లో చేరబోతున్నారు.ఇదిలాఉండగా బిఆర్ఎస్ సీనియర్ నేత కడియం శ్రీహరి ఇంటికి కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీ బయల్దేరారు. ఆమెతోపాటు మరో ముగ్గురు ఏఐసిసి నేతలు కూడా ఉన్నారు. వరంగల్ నుంచి బిఆర్ఎస్ టికెట్ పై పోటీ చేసేందుకు కడియం కావ్య విము ఖత వ్యక్తం చేసిన నేపథ్యంలో, తండ్రీకూతుళ్లయిన కడియం శ్రీహరి, కావ్యలను పార్టీలోకి ఆహ్వానించేందుకు దీపాదాస్ మున్షీ వారితో భేటీ కానున్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

మెదక్, మార్చి 29:తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్ లోని సీఎం నివాసంలో కలిశారు. రెండు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావుతో భేటీ అయిన మదన్ రెడ్డి కాంగ్రెస్ లో చేరేందుకు సీఎంను కలిశారు.

మెదక్ ఎంపీ టికెట్ ఇస్తామని కేసీఆర్ ప్రకటించి మోసం చేయడంతోనే తీవ్ర మనోవేదనకు గురై కాంగ్రెస్ లో చేరుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఇటీవల మాజీ మంత్రి హరీష్ రావు కౌడిపల్లిలోని మదన్ రెడ్డి ఇంటికి వెళ్లి బుజ్జగించినా వారి ప్రయత్నాలు ఫలించలేదు. మదన్ రెడ్డి వెంట మాజీ ఫుడ్ కమిషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి కూడా సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.

హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును సందర్శించిన ఫ్రెంచ్ రాయబారి

హైదరాబాద్, మార్చి 29: హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును ఫ్రెంచ్ రాయబారిబృందం ప్రత్యేకంగా పరిశీలించింది. భారత్‌లో ఫ్రాన్స్ రాయబారి డాక్టర్ థియెరీ మాథ్యూ ఆయన బృందానికి ఎల్ అండ్ టీ మెట్రో రైల్ లిమిటెడ్ అధికారులు శుక్రవారం స్వాగతం పలికారు.

ఉప్పల్‌లోని మెట్రో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు. మెట్రో రైల్ నెట్ వర్క్‌కి సంబంధించిన రైళ్ల రాకపోకలు, ప్రయాణికుల భద్రత, రియల్ టైమ్ సిస్టమ్ మేనేజ్‌మెంట్ తదితర అంశాలన్నీ నిర్వహణకు ఇది సెంట్రల్ హబ్‌గా వ్యవహరిస్తుందని మెట్రో అధికారులకు ప్రతినిధులకు వివరించారు.పట్టణ ప్రాంత రవాణా విభాగంలో వినూత్నత, సాంకేతిక పురోగతికి నిదర్శనమైన హైదరాబాద్ మెట్రో రైల్వే వ్యవస్థ ఎంతగానో ఆకట్టుకుందని ఫ్రెంచ్ రాయబారి థియెరీ మాథ్యూ తెలిపారు. భవిష్యత్తులోనూ కలిసి చేసేందుకు, సుస్థిరమైన అర్బన్ మొబిలిటీ సొల్యూషన్స్‌ను అభివృద్ధి చేసేందుకు పరిజ్ఞానాన్ని ఇచ్చిపుచ్చుకునేందుకు మాథ్యూ బృందం దోహదం చేస్తుందని మెట్రో ఎండి ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

కాశీం రజ్వీ కంటే గొప్పోల్లు కేసీఆర్ వద్ద ఫోన్ ట్యాపింగ్ చేసిన వాళ్ళు

-ఫోన్ ట్యాపింగ్ జరిగిందని కేటీఆరే ఒప్పుకున్నారన్నారు
-ట్యాపింగ్ పై కేసు ప్రూవ్ అయితే కేటీఆర్‌కు పదేళ్ల జైలు శిక్ష
– కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కౌంటర్

హైదరాబాద్ మార్చ్ 29 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఫోన్ ట్యాపింగ్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కౌంటర్ ఇచ్చారు. నేడు ఆయన కాసేపు మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని కేటీఆరే ఒప్పుకున్నారన్నారు. ఇద్దరి ముగ్గురి ట్యాపింగ్‌పై వ్యాఖ్యలను సుమోటోగా తీసుకొని కేసు బుక్ చేయాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై కేసు ప్రూవ్ అయితే కేటీఆర్‌కు పదేళ్ల జైలు శిక్ష పడుతుందన్నారు. సినిమా వాళ్ళ ఫోన్స్ కూడా ట్యాపింగ్ చేశారని తెలిసిందన్నారు. కాశీం రజ్వీ కంటే గొప్పోల్లు కేసీఆర్ వద్ద ఫోన్ ట్యాపింగ్ చేసిన వాళ్లని కోమటిరెడ్డి అన్నారు.

త్వరలో సినిమా థియేటర్ల పై రైడ్స్ జరుగుతాయని కోమటిరెడ్డి తెలిపారు. ఇష్టం వచ్చినట్లు సినిమా హాల్లో రేట్లు పెంచి వసూలు చేస్తున్నారన్నారు. మా డిపార్ట్మెంట్ టీంలు సినిమా హాల్లపై నిఘా ఉంచాయన్నారు. తేడా వస్తే థియేటర్లను సీజ్ చేస్తామన్నారు.

సినిమా ప్రమోషన్ల కు, క్లాపింగ్‌లకు తాను రానని ఇండ్రస్ట్రీలో ఉన్న వారికీ చెప్పానన్నారు. ఎక్కువ బడ్జెట్ పేరుతో సినిమాలు తీసి టికెట్ రేట్లు పెంచాలి అంటే కష్టమన్నారు. దీని వల్ల చిన్న సినిమా ను నమ్ముకున్న వాళ్లకు తీరని నష్టం జరుగుతోందన్నారు. సినిమా వాళ్ళ ఫోన్ ట్యాపింగ్ అంశంలో తన కు ఇప్పటి వరకూ ఎలాంటి ఫిర్యాదు లూ రాలేదన్నారు. తనకు ఫిర్యాదు చేస్తే అప్పుడు ఆలోచన చేస్తామని కోమటిరెడ్డి పేర్కొన్నారు.ఇక పనిలో పని గా.. ఎమ్మెల్యే దానం నాగేందర్ విషయంపై కూడా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. ఎమ్మెల్యేగా రాజీనామా చేయకుండా ఎంపీకి పోటీ కష్టమేనని భావిస్తున్నట్టు తెలిపారు. ఒక పార్టీలో ఎమ్మెల్యేగా గెలిచి... ఇంకో పార్టీలో ఎంపీగా పోటీ అంటే లీగల్ సమస్యలు వస్తా యని అభిప్రాయపడుతున్నట్టు పేర్కొన్నారు. కొత్త వాళ్ళకు టికెట్ ఇవ్వడం అంటే గెలిచే వాళ్లకు ఇస్తున్నారని తెలి పారు. అలాగని అది పాత వాళ్లకు అన్యాయం కాదన్నారు. వారికి తామం తా ఉన్నామన్నారు. హైదరాబా ద్ లాంటి వీక్ ఉన్న స్థానాల్లో గెలిచే వాళ్ళకే టికెట్లు ఇస్తున్నారని కోమటిరెడ్డి తెలిపారు.

పదేండ్లు పదవులు అనుభవించి.. కేకే, కడియం పార్టీ నుంచి జారుకున్నారు : కేటీఆర్

హైదరాబాద్, మార్చి 29: కేశవరావు, కడియం శ్రీహరి గత పదేండ్లు పార్టీలో అనేక పదవులు అనుభవించి ఇవాళ పార్టీ నుంచి జారుకున్నారని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

కష్టకాలంలో బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉంటానని చెప్పి ఇవాళ కాసాని జ్ఞానేశ్వర్ ముందుకు వచ్చారు. అవకాశం ఇస్తే చేవెళ్లలో నేను నిలబడుతానని చెప్పారు. దీంతో కేసీఆర్ ఆయనకు అవకాశం కల్పించారు. కాసాని ధీరోదాత్తమైన నాయకుడు. బలహీన వర్గాల ముద్దుబిడ్డ, బడుగుల ఆశాజ్యోతి అని చాలా మంది అనేక ప్రసంగాలు ఇచ్చారు. అలా బీసీ జాతి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్. ఒక్క రంగారెడ్డి జిల్లాకే కాదు.. రాష్ట్రం మొత్తానికి ఆయన సుపరిచితుడు. ముదిరాజ్‌లకు ఎంతో సేవ చేశారు అని కేటీఆర్ తెలిపారు.

కష్టకాలంలో మన కోసం వచ్చిన కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి. మన కష్టంలో ఉంటే పెద్ద పెద్ద నాయకులు కే కేశవరావు, కడియం శ్రీహరి పార్టీ నుంచి జారుకుంటున్నారు. ఈ సమయంలో ధీరోదాత్తంగా నిలబడి నేనున్నా అంటూ ముందుకు వచ్చిన నాయకుడిని కడుపులో పెట్టుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది.

చేవెళ్లలో నిలబడ్డది కేసీఆర్.. అనుకొని కొట్లాడుదాం. ఆయన కోసం ఓటేస్తాం అనే కమిట్‌మెంట్‌తో పని చేద్దాం. పదేండ్లు పదవులు అనుభవించిన తర్వాత.. పోయేవాళ్లు రెండు రాళ్లు వేసి పోతారు. అది వారి విజ్ఞతకే వదిలేద్దాం.. కాలమే సమాధానం చెప్తుందని కేటీఆర్ అన్నారు.రంజిత్ రెడ్డి పార్టీకి ద్రోహం చేసిండు.. కేసీఆర్ కాళ్లు పట్టుకున్న మళ్లీ రానివ్వం : కేటీఆర్

చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేశారనీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ రేపు వచ్చి ఇదే రంజిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి.. కేసీఆర్ కాళ్లు పట్టుకున్నా పార్టీలోకి రానివ్వం. వాళ్లకుండా తప్పకుండా బుద్ధి చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన చేవెళ్ల పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని స్పందించారు.

అసెంబ్లీ ఎన్నికల్లో 39 స్థానాలు గెలిచిన తర్వాత.. రంజిత్ రెడ్డి ఫోన్ చేసి ఏదేమైనా సరే.. అడ్వాన్స్‌గా ఎన్నికలకు పోవాలి.. ఫస్ట్ మీటింగ్ చేవెళ్లలో పెట్టి నన్ను అభ్యర్థిగా డిక్లేర్ చేస్తే పనిలో పడుతాను.. చేవెళ్లలో గెలిచి చూపించాలి. ఇక అందరికీ ఫోన్ చేసి తెలంగాణ భవన్‌లో మీటింగ్ పెట్టాం. అన్ని నియోజకవర్గాల్లో కార్యకర్తల సమావేశాలు పెట్టుకోవాలని నిర్ణయించుకున్నాం. అన్ని నియోజకవర్గాల్లో తిరుగుదాం అని నిర్ణయించుకున్నాం. నేనే చేవెళ్ల అభ్యర్థిని రంజిత్ రెడ్డి మీడియాతో చెప్పారు. ఇక భవన్ నుంచే చేవెళ్ల, పరిగి పర్యటనకు రంజిత్ రెడ్డితో కలిసి కారులో బయల్దేరాం. మన్నెగూడ వద్ద పట్నం మహేందర్ రెడ్డి కారు ఎక్కారు. ముగ్గురం కలిసి పోతుంటే.. మహేందర్ రెడ్డికి నీ మీద పుకార్లు వస్తున్నాయి అని చెప్పాను అని కేటీఆర్ తెలిపారు.

పొల్లుపొల్లు తిట్టిన 15 రోజులకే కాంగ్రెస్‌లోకి..

ఇక పరిగి, చేవెళ్ల మీటింగ్స్‌లో నా కంటే ఎక్కువగా కాంగ్రెస్ పార్టీని పొల్లుపొల్లు తిట్టారు.

పరిగిలో నాలుగైదు వేల మంది మీటింగ్‌లో ఉన్నారు. కారులో చెప్పిన ముచ్చట కార్యకర్తల ముందు చెప్పమని పట్నం మహేందర్ రెడ్డికి సూచించాను. కాంగ్రెస్‌లోకి పోతున్నట్లు నా మీద పుకార్లు వస్తున్నాయి. నా ఒక్కని మీద వస్తలేవు.. రంజిత్ రెడ్డి మీద కూడా వస్తున్నాయి అని మహేందర్ రెడ్డి అన్నారు. ఇక ఇద్దరు లొల్లి పెట్టుకున్నారు. ఆస్కార్ అవార్డు కంటే ఎక్కువగా యాక్టింగ్ చేశారు. నేను ఇద్దర్నీ నమ్మాను. అద్భుతమైన స్పీచ్‌లు ఇచ్చారు. చూస్తే 15 రోజుల తర్వాత కాంగ్రెస్ అభ్యర్థులుగా ప్రకటించారు అని కేటీఆర్ తెలిపారు.

విశ్వేశ్వర్ రెడ్డికి పట్టిన గతే రంజిత్‌కు..

2014లో విశ్వేశ్వర్ రెడ్డిని పట్టుబట్టి పార్టీలోకి తీసుకొచ్చాను. ఆయనకు ఏమైందో తెలియదు కానీ కాంగ్రెస్‌లోకి వెళ్లారు.

2018లో విశ్వేశ్వర్ రెడ్డిని ప్రజలు ఓడగొట్టారు. 2018లో రంజిత్ రెడ్డి కొత్త వ్యక్తి అయినా మీరందరూ ఆశీర్వదించి గెలిపించారు. ఇవాళ రంజిత్ రెడ్డి ద్రోహం చేశారు. బయటివాడు మోసం చేస్తే బాధ అనిపించదు. నీతోనే నీడలాగా తిరిగి, నీతోనే అన్ని మంచి మాటలు చెప్పి, కష్టకాలంలో ఉంటామని మాట చెప్పి.. కవిత అరెస్టు అయినరోజే నవ్వుకుంటా రంజిత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దాన్ని మనం తప్పకుండా తీర్చుకోవాలి. రాజకీయాల్లో ఎవరికీ అధికారం శాశ్వతం కాదు.

అధికారం పోగానే తమ స్వీయ ప్రయోజనాల కోసం ద్రోహం చేసి పోతున్నారు. చందన్‌వెల్లిలో రంజిత్ రెడ్డినే పరిశ్రమలు తెచ్చారట. కాలే యాదయ్య, అవినాష్ రెడ్డి సహకారం లేకుండానే పరిశ్రమలు తీసుకొచ్చానని రంజిత్ రెడ్డి అంటున్నారు. ఇంతకంటే సిగ్గు చేటు ఉండదు.

మళ్లీ రేపు వచ్చి ఇదే పట్నం మహేందర్ రెడ్డి, రంజిత్ రెడ్డి కేసీఆర్ కాళ్లు పట్టుకున్నా పార్టీలోకి రానివ్వం. వాళ్లకుండా తప్పకుండా బుద్ధి చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఆదిలాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ

ఆదిలాబాద్, మార్చి 29:ఆదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణ శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జుతో కలిసి సీఎం నివాసగృహంలో రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కాంగ్రెస్ టికెట్టు ఖరారు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

తొలిసారి మహిళా అభ్యర్థిగా అవకాశం కల్పించినందున పార్టీకి రుణపడి ఉంటానని ఎన్నికల ప్రచారంలో అందరితో కలుపుకొని వెళ్తానని సీఎంకు మాటిచ్చారు. శనివారం కౌటాల మండలం నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్నట్టు మంత్రి సీతక్క సీఎంకు వివరించారు. ఆమె వెంట టిపిసిసి జనరల్ సెక్రెటరీ సత్తు మల్లేష్ ఉన్నారు.

ఉచిత మరియు న్యాయమైన ఎన్నికలపై సెమినార్

హైదరాబాద్ మార్చి 29 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);మార్చి 30న బేగంపేట లోని టూరిజం ప్లాజాలో హైదరాబాద్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సెమినార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిటీ చైర్మన్ కె.ఎస్. రంగ సాయి తెలిపారు. ఈ సదస్సు కార్యక్రమానికి రాష్ట్ర సమాచార, దేవాదాయ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, విద్యుత్ శాఖ మాజీ మంత్రి నిమ్మగడ్డ రమేష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. మాజీ చీఫ్ సెక్రటరీ ఎల్వీ సుబ్రహ్మణ్యం, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్ తదితరులు హాజరవుతారని చెప్పారు. సెమినార్ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని చిన్న, మధ్యతరహా పత్రికల సంపాదకులు, రిపోర్టర్లు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కెఎన్ రంగసాయి కోరారు.

నేటి కందం– నేటికీ అందం

రోజా కుసుమము మాదిరి
తాజా వాసనలతోడ తనరగ–ప్రీతిన్
రాజస్థాన్ అవతరణను
నాజూకుగ జరుపవలయు నతశతములతోన్

(30–3–1949 రాజస్థాన్ రాష్ట్రావతరణ దినోత్సవం)

–రాధశ్రీ
సెల్:9494481210

పాఠశాల డ్రాప్ అవుట్స్‌ను తగ్గించలేమా !

2030 వరకు స్కూల్ డ్రాప్ అవుట్స్‌ను పూర్తిగా తగ్గించి 100 శాతం విద్యార్థుల నమోదు (ఎన్‌రోల్‌మెంట్), నిలుపుదల లేదా కొనసాగింపు (రిటెన్షన్) లక్ష్యాలను సాధించాలని నూతన విద్యా విధానం – 2020 ప్రధాన అంశంగా పేర్కొంటున్నది. గత దశాబ్ద కాలంలో విద్యార్థుల నమోదు, కొనసాగింపు అంశాల్లో మంచి ఫలితాలను సాధించిన భారతం అందరికీ ఉచిత పాఠశాల విద్య పథకంలో 100 శాతం నమోదును సాధించడంలో మాత్రం విఫలమవుతూనే ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2014 నుంచి 2023 వరకు సెకండరీ స్థూల నమోదు నిష్పత్తి (గ్రోస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో, జిఈఆర్) 75.7 శాతం నుంచి 79.2 శాతం వరకు పెరగడం గమనించగా, హైయ్యర్ సెకండరీ విభాగంలో జిఈఆర్ 46.3 శాతం నుంచి 56.8 శాతానికి చేరడం జరిగింది. పాఠశాలలో చేరిన బాలలు చదువులను కొనసాగించే విషయంలో నిలుపుదల రేటు(రిటెన్షన్ రేటు) ప్రాథమిక పాఠశాల విభాగంలో 67.4 శాతం నుంచి 75.8 శాతం వరకు పెరగడం, సెకండరీ స్థాయిలో 57.2 శాతం నుంచి 65.5 శాతానికి చేరింది. పాఠశాలల్లో నమోదు, కొనసాగింపు విషయంలో 100 శాతం వరకు చేరడం మాత్రం కష్టసాధ్యంగానే తోస్తున్నదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

పాఠశాలలు మారే దశలో అధిక డ్రాప్‌అవుట్స్:

దేశవ్యాప్తంగా 10 రకాల పాఠశాలల ద్వారా విద్యా బోధనలు జరుగుతున్నాయి. ప్రాథమిక స్థాయి నుంచి యూపిఎస్, యూపిఎస్ నుంచి సెకండరీ, సెకండరీ నుంచి సీనియర్ సెకండరీ పాఠశాలలకు మారుతున్న దశలో అధిక డ్రాప్‌అవుట్స్ అవుతున్నట్లు గమనించడం జరుగుతోంది. విద్యార్థుల అధిక డ్రాప్‌అవుట్స్ 6, 9, 11వ తరగతుల్లో జరుగుతున్నట్లు తెలుస్తున్నది. 5, 8, 10వ తరగతులకు పాఠశాల మారడం వల్ల డ్రాప్‌అవుట్స్ పెరుగుతున్నట్లు, ప్రాథమిక పాఠశాల నుంచి అప్పర్ ప్రైమరీ పాఠశాలకు మారుతున్న దశలో 6వ తరగతిలో 1.7 మిలియన్ల బాలలు, 9వ తరగతిలో 2.5 మిలియన్ల విద్యార్థులు, 11వ తరగతిలో చేరే స్థాయిలో 4.2 మిలియన్ల స్టూడెంట్స్ ఆయా పాఠశాలలకు దూరం అవుతూ డ్రాప్‌అవుట్స్ ఎక్కువగా పెరగడం నమోదు అవుతున్నది. దేశవ్యాప్తంగా ఏడాదిలో 250 మిలియన్ల భారత బాలల్లో 5 శాతం వరకు, అనగా 12.4 మిలియన్ల విద్యార్థినీవిద్యార్థులు స్కూల్ డ్రాప్‌అవుట్స్‌గా మిగిలిపోతున్నారని తేలింది. 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఒకే పాఠశాలలో విద్య బోధిస్తున్న హైయ్యర్ సీనియర్ సెకండరీ పాఠశాలల్లో చేరిన పిల్లల్లో డ్రాప్‌అవుట్స్ గణనీయంగా తగ్గుతున్నట్లు తేలింది.

పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసాన్ని ప్రభావితం చేసే అంశాలు:

ప్రముఖ సైకాలజిస్ట్ 'యూరీ బ్రోన్‌ఫెన్‌బ్రీనర్' వివరణ ప్రకారం పిల్లల సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి ఆవాస పరిసరాలు, పాఠశాల సౌకర్యాలు,అర్హత కలిగిన ఉపాధ్యాయుల అందుబాటు, మౌళిక వసతులు, కుటుంబ నేపథ్యం, సామాజిక ప్రభావం, సాంస్కృతిక, తల్లితండ్రుల అక్షరాస్యత, పేదరికం లాంటి అంశాలు కూడా దోహదపడతాయని అర్థం అవుతున్నాయి. పాఠశాలల్లో 100 శాతం నమోదు, కొనసాగింపు రేటు చేరడానికి మరో ఉత్తమ మార్గంగా 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు బోధించే ఒకే హైయ్యర్ సీనియర్ సెకండరీ పాఠశాలలు (హెచ్‌ఎస్‌ఎస్) నెలకొల్పడానికి కృషి జరగాలి. మారుమూల ప్రాంతాల జనాభా ప్రాతిపదికన ఇలాంటి హెచ్‌ఎస్‌ఎస్ స్కూల్స్ నెలకొల్పడం కష్టంగానే తోస్తున్నది. పిఎస్(1 – 5 తరగతులు) నుంచి యూపిఎస్(1–7 తరగతులు), యూపిఎస్ నుంచి సీనియర్ సెకండరీ(8 – 10 తరగతులు), సీనియర్ సెకండరీ నుంచి హైయ్యర్ సీనియర్ సెకండరీ (11 – 12 తరగతులు) పాఠశాలలు మారుతున్న సందర్భాల్లో డ్రాప్‌అవుట్స్ అధికంగా నమోదు కావడం గమనిస్తున్నారు.

స్కూల్ డ్రాప్‌అవుట్స్‌తో పాటు పాఠశాలల్లో నమోదును పెంచడానికి వీలయినంత వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఒకే ప్రాంగణంలో విద్య వసతులు కల్పించాలని సిఫార్సు చేస్తున్నారు. 12వ తరగతి తరువాత యూనివర్సిటీ స్థాయి ఉన్నత విద్యలో చేరడానికి యువత మక్కువ చూపకపోవడంతో 2021–22 వివరాల ప్రకారం హైయ్యర్ ఎడ్యుకేషన్ జిఈర్ 28.4 ఉండగా 2033 నాటికి 50 శాతానికి చేరవచ్చని అంచనా వేస్తున్నారు.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

మొజాంబిక్‌లో భారతదేశం - మొజాంబిక్ - టాంజానియా త్రిపాక్షిక (IMT TRILAT 24) ఎక్సర్‌సైజ్ నకాలా,

న్యూఢిల్లీ, మార్చి 29:భారత దేశం– మొజాంబిక్–టాంజానియా త్రైపాక్షిక వ్యాయామం యొక్క రెండవ ఎడిషన్ 28 మార్చి 24న మొజాంబిక్‌లోని నకాలాలో ముగిసింది. వారం రోజుల పాటు సాగే ఈ వ్యాయామం భారతదేశం, మొజాంబిక్ మరియు టాంజానియా నౌకాదళాల మధ్య మెరుగైన సముద్ర సహకారం మరియు పరస్పర చర్య యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. INS తిర్ మరియు సుజాత IMT TRILAT 24లో 21 నుండి 28 మార్చి 24 వరకు ఉమ్మడి వ్యాయామాలు, శిక్షణా సెషన్‌లు మరియు సహకార కార్యకలాపాల ద్వారా పాల్గొన్నారు, మూడు నౌకాదళాలకు జ్ఞానాన్ని మార్పిడి చేసుకోవడానికి, సామర్థ్యాలను పెంపొందించడానికి మరియు ఈ ప్రాంతంలో సముద్ర భద్రతను పెంపొందించడానికి అమూల్యమైన అవకాశాలను అందిస్తుంది.

IMT TRILAT 24 వ్యాయామం రెండు దశల్లో ఆవిష్కరించబడింది. 21 నుండి 24 మార్చి 24 వరకు ప్రారంభ హార్బర్ దశలో జాంజిబార్‌లోని ఎఐఓ తిర్ మరియు మపుటో వద్ద ఎఐఓ సుజాతలో ఏకకాలంలో ఇంటెన్సివ్ ట్రైనింగ్ సెషన్‌లు జరిగాయి. కార్యకలాపాలలో విజిట్, బోర్డ్, సెర్చ్ అండ్ సీజర్(BSS), డ్యామేజ్ కంట్రోల్ మరియు ఫైర్‌ఫైటింగ్ డ్రిల్స్, కమ్యూనికేషన్ విధానాలు మరియు CPR ప్రదర్శన మరియు క్యాజువాలిటీ తరలింపు (ICASE VAC)తో కూడిన వైద్య ఉపన్యాసాలపై కీలకమైన శిక్షణ ఉన్నాయి.

సముద్ర దశ 24 మార్చి 24న ప్రారంభమైంది, ఇందులో INS తిర్ మరియు INS సుజాత వరుసగా టాంజానియా మరియు మొజాంబిక్ నేవీల నుండి సముద్రపు రైడర్‌లను ఎక్కించాయి. మొజాంబిక్ నౌకాదళ నౌక నమటిలి మరియు టాంజానియా నౌకాదళ నౌక ఫతుండుతో సంయుక్త కార్యకలాపాలు సాగర్ (ప్రాంతంలో అందరికీ భద్రత డ వృద్ధి) దృష్టికి అనుగుణంగా ప్రాంతీయ నౌకాదళాలతో గణనీయమైన సినర్జీ మరియు నిరంతర ప్రయత్నాలను ప్రదర్శించాయి. సముద్రంలో జరిగిన పరిణామాలలో అనుకరణ VBSS వ్యాయామాలు మరియు రాత్రి విన్యాసాలు ఉన్నాయి. సముద్రపు రైడర్లకు బ్రిడ్జి వాచ్ కీపింగ్, డ్యామేజ్ కంట్రోల్, ఫైర్‌ఫైటింగ్‌పై శిక్షణ ఇచ్చారు. ఓడలు టాంజానియా మరియు మొజాంబిక్ నుండి EEZ యొక్క ఉమ్మడి నిఘాను కూడా చేపట్టాయి.

మొజాంబిక్‌లోని నకాలాలో ఐఎన్ఎస్ తిర్ మరియు ఐఎన్ఎస్ సుజాతలో జరిగిన ముగింపు కార్యక్రమంలో మూడు నౌకాదళాల ప్రతినిధులు పాల్గొన్నారు. ముగింపు వ్యాఖ్యలు విజయవంతమైన సహకారం, సముద్ర సామర్థ్యాలపై అవగాహన మరియు వ్యాయామం సమయంలో సాధించిన భాగస్వామ్య లక్ష్యాలను హైలైట్ చేశాయి. ఇది ప్రాధాన్య భద్రతా భాగస్వామిగా భారతదేశం యొక్క నిబద్ధతను నొక్కిచెప్పే సముద్ర భద్రత మరియు ప్రాంతీయ స్థిరత్వం కోసం నిరంతర సహకారాన్ని నొక్కి చెప్పింది.

MT TRILATతో పాటు, వివిధ అధికారిక మరియు శిక్షణా ఎక్సర్సైజులు, క్రాస్ డెక్ సందర్శనలు, స్పోర్ట్ ఫిక్చర్‌లు మరియు యోగా వంటివి నౌకల సుదూర శిక్షణ విస్తరణలో భాగంగా జరిగాయి. జాంజిబార్, మపుటో మరియు నకాలా వద్ద సందర్శకుల కోసం నౌకలు తెరవబడ్డాయి, ఇందులో పాఠశాల పిల్లలు, భారతీయ ప్రవాసులు మరియు స్థానిక జనాభాతో సహా 1500 మందికి పైగా ప్రజలు నౌకను సందర్శించారు. జాంజిబార్‌లోని మిజ్జిజిని అనాథాశ్రమ కేంద్రం మరియు మపుటోలోని ఓబ్రా డోమ్ ఓరియో రిసెప్షన్ సెంటర్‌లో స్నేహ బంధాలను పెంపొందించే కార్యక్రమాలను కూడా నిర్వహించారు.

స్క్రాప్ గోడౌన్‌లో భారీ అగ్ని ప్రమాదం..

హైదరాబాద్, మార్చి 29:ఇండ్ల మధ్య ఉన్న స్క్రాప్ గోడౌన్‌లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు చెలరేగి పక్కనే ఉన్న ఇళ్లకు వ్యాపించాయి. భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో మున్సిపాలిటీ పరిధిలోని రహదారిలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే.. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ శంషాబాద్ షాబాద్ ప్రధాన రహదారి పక్కనే ఉన్న ప్రియాంక గ్యాస్ గోడౌన్ పక్కన ఉన్న ఓ భారీ స్క్రాప్ గోడౌన్‌లో శుక్రవారం ఉదయం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దట్టమైన పొగ పక్కనే ఉన్న ఇండ్లకు వ్యాపించడంతో ఇండ్ల నుంచి పరుగులు తీశారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇండ్లు ఖాళీ చేస్తున్నారు ఫైరింజన్ల సాయంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు.

అనంతలో భగ్గుమన్న అసమ్మతి -టిడిపి కార్యాలయం బుగ్గి

అనంతపురం, మార్చి 29:అనంతపురం అర్బన్ టికెట్ దగ్గుబాటి ప్రసాద్ కు కేటాయించడంపై మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి వర్గీయులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయం వద్ద చేరుకుని సామాగ్రిని బయట వేసి నిప్పు అంటించారు. టికెట్లను 30 కోట్లకు అమ్ముకున్నారని చంద్రబాబు, లోకేష్ పై ఆరోపణలు చేశారు. కార్యాలయంలో ఫర్నిచర్, ఫ్లెక్సీలు బయటికి తీసుకొచ్చి నిప్పు పెట్టారు. అద్దాలు ధ్వంసం చేసి బీభత్సం సృష్టించారు.చంద్రబాబు ఫ్లెక్సీలు చించివేసి నిరసన తెలిపారు చంద్రబాబు ఫోటోలకు నిప్పు పెట్టి నిరసన తెలిపారు.చంద్రబాబుపై తీవ్ర పదజాలంతో కార్యకర్తలు విరుచుకుపడ్డారు. పార్టీ కోసం కష్టపడిన వారికి ద్రోహం చేసిన వ్యక్తి చంద్రబాబు అంటూ వ్యాఖ్యలు.

నిరసన కార్యక్రమంలో స్పృహ కోల్పోయిన ఒక మహిళా కార్యకర్తకు స్థానికంగా వైద్యం చేసి చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. గడిచిన ఐదు సంవత్సరాలుగా ప్రభాకర్ చౌదరి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టుకున్నారు. అయితే దగ్గుపాటి ప్రసాద్ ఏమాత్రం పార్టీ కార్యక్రమాలు చేయకపోయినా టికెట్ ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఇదేవిధంగా గుంతకల్లులో మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం కు టికెట్ ఇవ్వడంతో మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జ్ జితేందర్ గౌడ్ వర్గీయులు నిరసన వ్యక్తం చేశారు. రెబల్ అభ్యర్థులుగా బరిలోకి దిగి పార్టీని ఓడిస్తామని హెచ్చరించారు.

ఖాతాలు యాక్టివ్‌గా ఉండాలంటే ఈ నెలాఖరులోగా కనీస మొత్తం డిపాజిట్ చేయాలి

న్యూ డిల్లీ మార్చ్ 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023–24) మరో రెండు రోజుల్లో ముగిసిపోతున్నది. సరిగ్గా మూడో రోజు ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం (2024–25) ప్రారంభం అవుతున్నది. వేతన జీవులు, వ్యాపారులు, కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌లు ఆదాయం పన్ను మినహాయింపులు క్లయిమ్ చేయాలంటే ఈ నెలాఖరులోపు వివిధ పథకాల్లో మదుపు చేయాలి. పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై) పథకాల్లో పెట్టుబడులకూ 2024 మార్చి 31 తుది గడువు. అలాగే ఎస్బీఐ అమృత్ కలశ్ స్కీం కూ ఈ నెలాఖరే తుది గడువు కానున్నది. వాటి వివరాలు పూర్తిగా తెలుసుకుందాం..

సుకన్య, పీపీఎఫ్ పథకాల్లో కనీస డిపాజిట్ ఇలా..

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్), సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై) ఖాతాలు యాక్టివ్‌గా ఉండాలంటే ఈ నెలాఖరులోగా కనీస మొత్తం డిపాజిట్ చేయడం తప్పనిసరి. మార్చి 31 లోపు డిపాజిట్ చేయని ఖాతాలు ఇన్ యాక్టివ్ అవుతాయి. ఒకవేళ తర్వాత డిపాజిట్ చేయాలన్నా ఫైన్ చెల్లించాల్సి ఉంటుంది. ఒక ఆర్థిక సంవత్సరంలో పీపీఎఫ్ ఖాతాలో కనీసం రూ.500, ఎఎస్‌వై ఖాతాల్లో రూ.250 తప్పనిసరి డిపాజిట్ చేయాలి.

ఆదాయం పన్ను ఆదా పెట్టుబడులు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మీరు ఇప్పటి వరకూ పన్ను ఆదా చేయడానికి ఎటువంటి పెట్టుబడులు పెట్టలేదా.. అయితే, వెంటనే మదుపు చేయండి. ఆదాయం పన్ను చట్టంలోని 80సీ సెక్షన్ కింద పన్ను మినహాయింపు పొందొచ్చు. పీపీఎఫ్, ఎస్ఎస్‌వై, ఐదేండ్ల ఫిక్స్ డ్ డిపాజిట్, ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్ (ఈఎల్ఎస్ఎస్) పథకాల్లో పొదుపు చేయొచ్చు. ఆదాయం పన్ను చట్టంలోని 80సీ సెక్షన్ కింద రూ.1.5 లక్షల పెట్టుబడులపై పన్ను ఆదా చేయొచ్చు.

ఫాస్టాగ్ కేవైసీ అప్ డేట్ తప్పనిసరి

మీకు కారు ఉందా.. ఇప్పటికీ మీరు మీ ఫాస్టాగ్ ఖాతా కేవైసీ అప్ డేట్ చేయలేదా.. అయితే వెంటనే చేసేయండి. ఈ నెలాఖరు తర్వాత కేవైసీ అప్ డేట్ చేయని ఫాస్టాగ్ ఖాతాలను బ్లాక్ లిస్ట్ లోకి పంపడం గానీ, డీయాక్టివేట్ చేయడం గానీ చేస్తారు. మీ ఫాస్టాగ్ ఖాతాలో బ్యాలెన్స్ సొమ్ము ఉన్నా.. కేవైసీ అప్‌డేట్ చేసుకోకపోతే డీయాక్టివేట్ చేస్తారు.

ఎస్బీఐ అమృత్ కలశ్ స్కీంలో మదుపు చేయండి

భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ప్రారంభించిన స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్ 'అమృత్ కలశ్' ఈ నెలాఖరుతో ముగియనున్నది. సీనియర్ సిటిజన్లకు ఈ పథకం కింద ఏటా 7.6 శాతం వడ్డీ, సాధారణ పౌరులకు 7.1 శాతం వడ్డీ ఆఫర్ చేస్తుంది. 400 రోజుల గడువుతో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయొచ్చు.

మూడు రాజధానుల పేరిట మూడు ముక్కలాట..జగన్ పై చంద్రనిప్పులు

–కర్నూలు జిల్లాను రాజధాని చేశావా జగన్!
జే టాక్స్, జె బ్రాండ్ పేరిట ప్రజల జేబులు కొల్లగొట్టావు
రవ్వలకొండను మింగిన అనకొండ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి..
బ్రహ్మంగారు కాలజ్ఞానం రాసిన చరిత్ర కలిగిన కొండలను వదలని నాయకులు మీరు
బొలెరో బ్యాచ్ బరతం పడతాం
అజాతశత్రువు బీసీ జనార్దన్ రెడ్డి
బీసీ జనార్దన్ రెడ్డిని, బైరెడ్డి శబరిని గెలిపించండి
బనగానపల్లెను అభివృద్ధి చేసి చూపిస్తాం?.
బనగానపల్లె ప్రజాగళం కు జనసునామా
మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు?

అమరావతి, మార్చి 29: అభివృద్ధి వికేంద్రీకరణ , మూడు రాజధానులు పేరిట మూడుముక్కలాటాడిన జగన్ కర్నూలు జిల్లాను న్యాయ రాజధానిగా చేశాడా అని, జే టాక్స్, జే బ్రాండ్ పేరిట ప్రజల జేబులు కొల్లగొట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు.నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం కేంద్రంగా పెట్రోల్ బంకు సర్కిల్ ప్రజాగళం భారీ బహిరంగసభ లో జగన్ పై నిప్పులు చేరిగారు.మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాటాడి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన దుర్మార్గుడు జగన్ అన్నారు. ప్రజలకు పది రూపాయలు ఇచ్చి వంద రూపాయలు దోచేసిన మోసగాడు జగన్ అని,ఒక్క ఛాన్స్ తండ్రి లేని బిడ్డను అని చిన్నాన్నను గొడ్డలి పోటుతో చంపేశారని తీవ్రంగా విమర్శించారు.అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత ఈ దుర్మార్గుడిదేనని, ఫ్యాన్ పీకేసి చెత్తకుండీలో పారేస్తేనే అందరికీ భవిష్యత్తు ఉంటుందని అన్నారు.

దోపిడి దారుడు, దొంగ జగన్ మోహన్ రెడ్డికి నా వయసు గురించి మాట్లాడే అర్హత లేదు అన్నారు. టిడిపి అభివృద్ధి పనులు చేస్తే కూల్చి వేసే నైజం వైసిపిదని, టిడిపిది విజన్ ,వైసిపి ది పాయిజన్ అన్నారు. బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బనగానపల్లెకు పట్టిన శని అని ,వచ్చే ఎన్నికల్లో శని ని వదిలించుకోవాలని ప్రజలకు సూచించారు. వీరబ్రహ్మేంద్ర స్వామి కాలజ్ఞానం రాసిన, రవ్వల కొండను మింగేసిన అనకొండ కాటసాని రామిరెడ్డి అని విమర్శించారు. కాటసాని కనుసన్నల్లో నాటు సారా, కమిషన్ల దందా, బొలెరో బ్యాచ్, సెటిల్మెంట్ బ్యాచ్ లు విజృంభిస్తున్నాయని వాటన్నిటికీ ఫుల్ స్టాప్ పెడతామన్నారు.

అజాతశత్రువు అయిన బీసీ జనార్దన్ రెడ్డిని గెలిపించాలని 30 వేల మెజార్టీకి పైగా ఇక్కడ రావాలన్నారు. అభివృద్ధి మాంత్రికుడు నిత్యం నియోజకవర్గ ప్రజల గురించి మాట్లాడే బీసీని గెలిపించి సత్తా చాటాలని సూచించారు.

బనగానపల్లెకు ఔటర్ రింగ్ రోడ్డు, ఇంజనీరింగ్ కళాశాల, ఆటోనగర్ ఏర్పాటు , కోవెల కుంట్ల కు బైపాస్ రోడ్డు, కావాలని బీసీ జనార్దన్ రెడ్డి చంద్రబాబును అడగగా వీటన్నిటిని అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే పూర్తి చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అదేవిధంగా రెండు సెంట్ల ఇంటి స్థలాన్ని కూడా ప్రజలకు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. నంద్యాల ఎంపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరిని, బనగానపల్లె ఎమ్మెల్యే అభ్యర్థిగా బీసీ జనార్దన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

మండుటెండలో జనసునామా..

మధ్యాహ్న సమయంలోనూ మండుటెండల్లో వేలాది మంది ఇక్కడికి తగిలి రావడం వెనుక అధికార పార్టీపై ఎంత కసి మీలో ఉందో, టిడిపి పై ఎంత ప్రేమాభిమానాలు ఉన్నాయో తెలిసిపోతుందని తెలిపారు. జగన్ సభలకు జనాలు లేరని, గ్రాఫిక్స్ లతో మాయ చేస్తున్నారని,ఈ మాయా లు మరో 40 రోజులు మాత్రమేనన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే జగన్ పోవాలని, సైకిల్ రావాలని, కూటమి ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉందని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు.

గెలిచేది.. నిలిచేది మనమే.. మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి..

నేడు జరగనున్న ఎన్నికల్లో గెలిచేది మనమేనని ప్రజల్లో నిలిచేది మనమేనని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. ప్రజా గళం సభకు వేలాదిగా ప్రజలు తరలి రావడం వైసిపి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను తెలియజేస్తుందన్నారు. దోచుకోవడం దాచుకోవడం మినహా ఇక్కడ నాయకులు చేసింది ఏమీ లేదన్నారు. 2014 నుండి 2019 వరకు మేము చేసిన అభివృద్ధే బనగానపల్లె లో ఇప్పటికి కనబడుతుందన్నారు. ఐదు సంవత్సరాల వైకాపా పాలనలో జరిగిన అభివృద్ధి ఏమిటో వైకాపా నాయకులు చెప్పుకునే పరిస్థితిలో లేరన్నారు. జగన్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని త్వరలోనే కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని నియోజకవర్గ ప్రజలకు నిజమైన అభివృద్ధి ఏమిటో చూపిస్తామని ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు.

కదిరిలో టిడిపి ఆవిర్భావ వేడుకలు

–కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు ..
–రాజకీయం అంటే సేవ గా భావించిన ఎన్టీఆర్
–అదే తమకు స్ఫూర్తి అన్న టిడిపి అధినేత
–ఉండవల్లి పార్టీ కార్యాలయంలో భువనేశ్వరి
–తండ్రికి ఘన నివాళులర్పించిన మాజీ సిఎం సతీమణి

కదిరి మార్చి 29:– 'ప్రజాగళం' యాత్రలో భాగంగా జిల్లాల పర్యటనలో ఉన్న చంద్రబాబు శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో నేడు నిర్వహించిన తెదేపా ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలు, నేతలకు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదు.. ప్రజలకు సేవచేయడమని ఎన్టీఆర్ నిరూపించారని కొనియాడారు.

అలాగే పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు, నేతలకు ఎక్స్(ట్విటర్) వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్, జ్యోతిబా ఫులే వంటి మహనీయుల స్ఫూర్తితో 1982లో ఇదే రోజున ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని ప్రకటించారని గుర్తుచేశారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్లాలనే ఉద్దేశంతో పార్టీ, ప్రభుత్వంలో కీలక బాధ్యతలు ఇచ్చారని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా తెదేపా కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఇక ముందూ ఇదే అంకితభావంతో బంగారు భవిష్యత్తు కోసం కృషి చేస్తామని చంద్రబాబు తెలిపారు.

తండ్రికి నివాళులర్పించిన భువనేశ్వరి..

ఉండవల్లిలో తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన కుమార్తె, చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, తెలుగు యువత రాష్ట్ర నాయకులు రవినాయుడు, జస్వంత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు.

తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పుట్టింది తెలుగుదేశమని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు.



ఈ మేరకు ఎక్స్ (ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. అణగారిన వర్గాలకు అండగా నిలిచింది పసుపు జెండా అని పేర్కొన్నారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అన్న ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం శ్రమిస్తున్నట్లు తెలిపారు.

నార్త్ వెస్ట్ రీజియన్‌లోని ఇండియన్ కోస్ట్ గార్డ్ సౌకర్యాలను సందర్శించిన రక్షణ కార్యదర్శి

న్యూఢిల్లీ, మార్చి 29:డిఫెన్స్ సెక్రటరీ శ్రీ గిరిధర్ అరమనే 28-29 మార్చి 2024న నార్త్ వెస్ట్ రీజియన్‌లోని ఇండియన్ కోస్ట్ గార్డ్ సౌకర్యాలను సందర్శించారు. పర్యటన సందర్భంగా, 28 మార్చి 24న ఓఖాలో హోవర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ యూనిట్ (HMU) కోసం మౌలిక సదుపాయాలను ప్రారంభించారు. కోస్ట్ గార్డ్ OTM మరియు ఇనాజ్ విలేజ్ వెరావల్‌లో వివాహిత వసతి గృహాన్ని 29 మార్చి 2024న శ్రీమతి గాయత్రీ అరమనే ప్రారంభించారు.

జరగబోయే 200 మీటర్ల ఎఅఉ జెట్టీ నిర్మాణ పనుల గురించి కూడా రక్షణ కార్యదర్శికి వివరించబడింది. తన బాధ్యతాయుత ప్రాంతంలో జాతీయ సముద్ర ప్రయోజనాలను కాపాడటంలో OTM పోషించిన పాత్రను ఆయన ప్రశంసించారు.

హోవర్‌క్రాఫ్ట్‌లు గుజరాత్ తీరం వెంబడి నిస్సారమైన నీరు మరియు చిత్తడి నేలల్లో, ఏరియా ఆఫ్ రెస్పాన్సిబిలిటీ (ఎంఖీ), గల్ఫ్ ఆఫ్ కచ్‌లోని 50 దీవులలో నిఘా నిర్వహించడానికి OTM మరియు జఖౌలో ఉన్నాయి. ఊఓఉ కోసం ఫీల్డ్ సదుపాయం ఈ హోవర్‌క్రాఫ్ట్‌ల యొక్క సకాలంలో సాంకేతిక మద్దతు, నిర్వహణ ఉ నిర్వహణను ప్రారంభిస్తుంది, ఇది వాంఛనీయ కార్యాచరణ లభ్యతను నిర్ధారిస్తుంది మరియు ఏదైనా కార్యాచరణ అవసరాలను తీర్చడానికి వాటిని ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచుతుంది. HMU సౌకర్యాలు సాంకేతిక సహాయం కోసం ACV పార్కింగ్, కార్యాలయ భవనం ఉన్నాయి. , వర్క్‌షాప్ మరియు మెయింటెనెన్స్ ఏరియా.

ఇనాజ్ విలేజ్ వెరావల్ వద్ద ఉన్న కోస్ట్ గార్డ్ రెసిడెన్షియల్ ఏరియాలో 60 సంఖ్యల వివాహిత వసతి, అన్ని వాతావరణ హెలిప్యాడ్, సబార్డినేట్ ఆఫీసర్లు ఉ నావికుల కోసం నివాస వసతి, పరేడ్ గ్రౌండ్ మరియు మెస్ ఉన్నాయి. హెలిప్యాడ్ ఉనికి వెరావల్‌లోని వివిధ కార్యకలాపాలకు వ్యూహాత్మక ప్రయోజనాన్ని జోడిస్తుంది, ఇందులో సముద్ర అత్యవసర పరిస్థితులు, శోధన ఉ రెస్క్యూ మిషన్‌లు మరియు నిఘా కార్యకలాపాలు ఉంటాయి.ICG ప్రాంతీయ ప్రధాన కార్యాలయం (నార్త్ వెస్ట్) 16 డిసెంబర్ 2009న గాంధీనగర్‌లో స్థాపించబడింది. ఇది గుజరాత్, డామన్ ఉ డయ్యాలోని సముద్ర ప్రాంతాలలో ICG యొక్క తప్పనిసరి చార్టర్‌ను అమలు చేస్తుంది.

ICG బెర్తింగ్ మరియు ఇతర అవస్థాపన అభివృద్ధిపై దృష్టి సారించింది, ఇది అధునాతన ఉపరితల మరియు వాయు ప్లాట్‌ఫారమ్‌లను ఆపరేట్ చేయడానికి సౌకర్యాలను సమకూర్చడంలో నిబద్ధతను నొక్కి చెబుతుంది. వదినార్ వద్ద ఇటీవల ప్రారంభించిన జెట్టీతో పాటు, ఓఖా వద్ద 200 మీటర్ల జెట్టీకి అదనంగా పోర్‌బందర్‌లో 100 మీటర్ల జెట్టీని మరియు ముంద్రాలో 125 మీటర్ల జెట్టీని కూడా ఐసిజి నిర్మిస్తోంది. ఈ సంఘటనలను ఇండియన్ కోస్ట్ గార్డ్ డైరెక్టర్ జనరల్ డైరెక్టర్ జనరల్ రాకేష్ పాల్ మరియు కోస్ట్ గార్డ్ రీజియన్ (ఔచి) కమాండర్ ఇన్స్పెక్టర్ జనరల్ ంఐ హర్బోలాతో పాటు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖులు వీక్షించారు.

మెటాక్ సెమినార్ 'మేఘయాన్ 2024' - వాతావరణ మార్పుల ముందు రేఖపై అంతర్దృష్టి

న్యూఢిల్లీ, మార్చి 29:ప్రపంచ వాతావరణ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 23న జరుపుకుంటారు. ఇది 23 మార్చి 1950న ప్రపంచ వాతావరణ సంస్థ (చిఓ) యొక్క మూలాన్ని సూచిస్తుంది మరియు ఈ రంగంలో వాతావరణ శాస్త్రవేత్తల యొక్క అమూల్యమైన సహకారం మరియు ముఖ్యమైన పాత్రను సూచిస్తుంది. ప్రపంచ వాతావరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా, సదరన్ నేవల్ కమాండ్‌లో స్కూల్ ఆఫ్ నేవల్ ఓషనాలజీ ఉ మెటియోరాలజీ (ఞఖ్ఖ) మరియు ఇండియన్ నేవల్ మెటీరోలాజికల్ అనాలిసిస్ సెంటర్ ద్వారా (వాతావరణ మరియు సముద్ర శాస్త్ర) సెమినార్ బి'మేఘ యాన్-24'బి నిర్వహించబడింది. 28 మార్చి 24. సెమినార్ 2024 సంవత్సరానికి చిఓ ద్వారా ప్రకటించబడిన బి×'అట్ ది ఫ్రంట్‌లైన్ ఆఫ్ క్లైమేట్ యాక్షన్'×బి అనే థీమ్‌పై ఆధారపడింది.

వర్చువల్ మోడ్ ద్వారా నావల్ స్టాఫ్ చీఫ్ అడ్మిరల్ ఆర్ హరి కుమార్ ప్రారంభోపన్యాసం చేశారు. వాతావరణ మార్పుల సవాల్‌పై ఖచ్చితమైన మరియు తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరాన్ని మరియు చిఓ యొక్క వాతావరణ సేవల కోసం గ్లోబల్ ఫ్రేమ్‌వర్క్ కింద 'క్లైమేట్ స్మార్ట్ సొసైటీని సాధించడం' అనే ఉమ్మడి లక్ష్యాన్ని సామూహికంగా కొనసాగించాల్సిన అవసరాన్ని ఆయన హైలైట్ చేశారు. పర్యావరణ సమస్యలను పరిష్కరించడానికి మరియు భద్రతా వ్యూహంలో వాతావరణ మార్పు పరిగణనలను ఏకీకృతం చేయడానికి దీర్ఘకాలిక స్థిరమైన విధానాలను అవలంబించడానికి భారత నౌకాదళం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించారు. సురక్షితమైన ఉ అనుకూలమైన నావికాదళ కార్యకలాపాలకు విశ్వసనీయమైన METOC మద్దతుపై ప్రాముఖ్యతనిస్తూ, అన్ని డొమైన్‌లలో కీలకమైన సహాయాన్ని అందిస్తూ ఈ రంగంలోని నిపుణులను కలుసుకున్న నావికాదళం యొక్క అంకితమైన ప్రయత్నాలు మరియు సహకారాన్ని ఆయన అభినందించారు.

హైదరాబాద్‌లోని ఇండియన్ నావల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఎఐఔఆమా)లోని సైంటిస్ట్ జి డాక్టర్ టీవీఎస్ ఉదయ్ భాస్కర్ మరియు నేషనల్ సెంటర్ ఫర్ మీడియం రేంజ్ ఫోర్‌కాస్టింగ్ (ఔఅఓఖీచిఈ) సైంటిస్ట్ 'ఉ' డాక్టర్ రాఘవేంద్ర అషిత్ అతిథి వక్తల ప్రదర్శనలను సెమినార్ చూసింది. ఢిల్లీ. జాతీయ స్థాయిలో నిర్ణయం తీసుకోవడంలో విధాన నిర్ణేతలకు సహాయపడేందుకు సైంటిఫిక్ ఏజెన్సీలు అవలంబిస్తున్న తాజా పద్ధతులు మరియు వాతావరణ డేటా క్రంచింగ్‌పై వారు ప్రేక్షకులకు అవగాహన కల్పించారు. అదనంగా, 'నావికాదళ కార్యకలాపాలపై వాతావరణం మరియు వాతావరణ మార్పుల ప్రభావం' అనే వివిధ అంశాలపై ప్యానెల్ చర్చలు నిర్వహించబడ్డాయి, నిర్వహణ పరిణామాల కోసం ఓఖూఅ ఇన్‌పుట్‌లు/షోర్‌కాస్ట్‌లను అందించడంలో ఇండియన్ నేవీ ఉ ఇండియన్ సైంటిఫిక్ ఆర్గనైజేషన్లు అవలంబించిన తాజా సాంకేతికతలను బయటకు తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా వాతావరణ సంబంధిత సమాచారం మరియు అంచనాలను వ్యాప్తి చేయడానికి స్వదేశీ మొబైల్ అప్లికేషన్ INDRA (ఇండియన్ నావల్ డైనమిక్ రిసోర్స్ ఫర్ వెదర్ అనాలిసిస్) కూడా ప్రారంభించబడింది. ఈ అప్లికేషన్‌ను BISAG (భాస్కరాచార్య నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్పేస్ అప్లికేషన్స్ అండ్ జియో-ఇన్ఫర్మేటిక్స్) డైరెక్టరేట్ ఆఫ్ నేవల్ ఓషనాలజీ అండ్ మెటియోరాలజీ, ఇండియన్ నేవీ సమన్వయంతో అభివృద్ధి చేసింది. ఈ కార్యక్రమంలో సదరన్ నేవల్ కమాండ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ రియర్ అడ్మిరల్ ఉపల్ కుందు, నావల్ హెడ్ క్వార్టర్స్ సీఎండీ అభినవ్ బార్వే (NOM), BISAG డైరెక్టర్ మిరేన్ కరంత పాల్గొన్నారు. వాతావరణం మరియు వాతావరణ సేవలపై విజ్ఞానం ఉ అంతర్దృష్టులను పంచుకోవడంతోపాటు వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కోవడానికి ఈ సదస్సు ఒక వేదికగా ఉపయోగపడింది.

వారం రోజుల్లో పూర్తి మార్పు రావాలి.. లేదంటే చర్యలుంటాయ్ - ధన్ పాల్

నిజామాబాద్, మార్చి 29:నిజామాబాద్ నగరంలో వాటర్ ఫిల్టర్ బెడ్లు పూర్తిగా అస్తవ్యస్తంగా మారాయని, వారం రోజుల్లో పూర్తిగా మార్పు రావాలని, లేకుంటే చర్యలు తప్పవని అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ అధికారులను ఆదేశించారు. ఇందూర్ జిల్లా నగరపాలక సంస్థ మంచినీటి కోసం నిర్మించిన అలిసాగర్, ఖిల్లా వాటర్ ఫిల్టర్ బెడ్ లకు శుక్రవారం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పరిశీలించారు. ఈ సందర్భ ంగా ధన్ పాల్ మాట్లాడుతూ నగరంలో పలు డివిజన్ లో నీటి సమస్యలు తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశంతో ప్రజలు మంచినీటి ఫిల్టరింగ్ ఎలా జరుగుతుందని పరిశీలించారు. అలిసాగర్ ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 0.30 టీఎమ్ సి ఉండగా ఇప్పుడు ఉన్న నీటి సామర్థ్యం రెండు నెలలకు సరిపోతుందని తెలిపారు.కానీ సగం యంత్రాలు పనిచేయడం లేదని అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారిపై మండిపడ్డారు. ఖిల్లా వాటర్ ఫిల్టర్ కూడా చాలా దారుణమైన దుస్థితి ఉందని, సరైన మెయింటెనెన్స్ లేక ఫిల్టర్ అయినా నీటిలో నాచు, వేస్ట్ పదార్థాలు చెత్త పేరుకుపోయి ఉన్నాయని, ప్రజల జీవితాలతో ఇరిగేషన్ అధికారులు ఆడుకుంటున్నారని మండిపడ్డారు. అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని మండిపడ్డారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ తో ఫోన్లో మాట్లాడి వారం రోజుల్లో దీని పై నివేదిక ఇవ్వాలని, యంత్రాలన్నీ పని చేసే విధంగా చర్యలు తీసుకొని, స్వచ్ఛమైన త్రాగు నీటిని నగర ప్రజలకు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎన్ ఎం సి కార్పొరేటర్స్, మండల అధ్యక్షులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

హస్తం గూటికి మాజీ మంత్రి అల్లోల, మాజీ ఎమ్మెల్యే అరవింద్ రెడ్డి..!

ఆదిలాబాద్, మార్చి 29: లోక్ సభ ఎన్నికలవేళ వరుస వలసలతో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఇటీవలే ఆ పార్టీని వీడి మాజీ ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, జి విట్టల్ రెడ్డి కాంగ్రెస్లో చేరిపోగా తాజాగా గులాబీ పార్టీ సీనియర్ నేత మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సన్నద్ధమయ్యారు. ఇంద్రకరణ్ రెడ్డి ఇప్పటికే కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి ఇంటికి వెళ్లి పార్టీలో చేరెందుకు సంసిద్ధత వ్యక్తం చేయగా, కే కేశవరావు ఇంటికి కూడా వెళ్లి చర్చలు జరిపారు.

నిర్మల్ లో కాంగ్రెస్ నేతలు మాత్రం ఇంద్రకరణ్ రెడ్డి ని పార్టీలో చేర్చుకోవద్దని ఆందోళనలు చేపట్టారు. ఎన్నికలవేళ కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ఇంద్రకరణ్ రెడ్డి ని పార్టీలో చేర్చుకునేందుకు తెలంగాణ ఇన్చార్జి దీపాదాస్ మున్షి శుక్రవారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. ఇంద్రకరణ్ రెడ్డి కే కేశవరావు తో కలిసి శనివారం పార్టీలో చేరే అవకాశం ఉందని, ఆయనతోపాటు మంచిర్యాల జిల్లా బి ఆర్ఎస్ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద్ రెడ్డి కూడా తన అనుచరులతో కలిసి కాంగ్రెస్లో చేరనున్నారు. వీరిద్దరూ టిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు, ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. కాగా చేరిక విషయమై ఇంద్రకరణ్ రెడ్డి ని ఆంధ్రప్రభ సంప్రదించగా కార్యకర్తల అభీష్టం మేరకు నడుచుకుంటానని, అంతా కాలమే నిర్ణయిస్తుందని దాటవేశారు.

ఆంధ్రప్రదేశ్‌కు మరో ముగ్గురు ఎన్నికల ప్రత్యేక అబ్జర్వర్లను నియమించిన ఈసి

అమరావతి మార్చ్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: సార్వత్రిక ఎన్నికల దృష్ట్రా కేంద్ర ఎన్నికల సంఘం ఆంధ్రప్రదేశ్‌కు మరో ముగ్గురు ఎన్నికల ప్రత్యేక అబ్జర్వర్లను నియమించింది . ఏపీలో ఉన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా ముందు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకుంది.దేశవ్యాప్తంగా ఎన్నికల షెడ్యూల్ వెలువడ్డ వెంటనే అమలులోకి వచ్చిన కోడ్‌ను ఏపీలో పలు పార్టీలు ఉల్లంఘించాయని ఫిర్యాదులు వెళ్లాయి. పరస్పరం దాడులు, హత్యలు, హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవడాన్ని తీవ్రంగా పరిగణించి కేంద్ర ఎన్నికల సంఘం ఏపీకి ముగ్గురిని ప్రత్యేక ఎ్ రి శీ ల క్ ్ ల ం గా నియమించింది.ప్రత్యేక పోలీసు అబ్జర్వర్‌గా దీపక్ మిశ్రా , ప్రత్యేక సాధారణ ఎన్నికల అబ్జర్వర్‌గా రామ్ మోహన్ మిశ్రా, ప్రత్యేక ఎన్నికల వ్యయ అబ్జర్వర్ గా నీనా నిగమ్‌లను నియమించింది. ఈ ముగ్గురు వచ్చేవారం ఏపీలో విస్తృతంగా పర్యటించనున్నారు.

పార్టీలకు, స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల గుర్తులు ఎలా కేటాయిస్తారు..

న్యూ ఢిల్లీ మార్చ్ 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: లోక్ సభ ఎన్నికలకు ఈసీ సిద్ధమవుతోంది. దేశవ్యాప్తంగా ఎన్నికల వాతావరణం వచ్చేసింది. అధికార, ప్రతిపక్షపార్టీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. లోక్ సభ ఎన్నికలు వివిధ దశల్లో ఏప్రిల్ 19 నుంచి జరగనుండగా.. ఎన్నికల యుద్ధంలో గెలవడానికి అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ తదితర పార్టీలు కసరత్తు ముమ్మరం చేశాయి. అయితే మీకెప్పుడైనా ఈ సందేహం వచ్చిందా. పార్టీలకు, స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల గుర్తులు ఎలా కేటాయిస్తారోనని.

మధురవాడలో దారుణం..! లైంగిక వేధింపులతో చైతన్య విద్యార్థిని ఆత్మహత్య

అమరావతి, మార్చి 29: విశాఖ మధురవాడ కొమ్మది లో విద్యార్థినిపై దారుణ లైంగిక వేధింపుల సంఘటన మళ్లీ చోటు చేసుకుంది.ఈ లైంగిక వేధింపులతో విద్యార్థిని ఆత్మహత్య కు దారితీసింది. ఈ సంఘటన సంచలనం రేపింది. ఇటీవల కాలంలో వరుసగా విశాఖ మధురవాడలో ఉన్న విద్యాసంస్థల్లో విద్యార్థినీ విద్యార్థుల ఆత్మహత్యలు,అత్యాచారాల సంఘటనలు నిత్య కృత్యంగా మారాయి. ఇటీవల ఒక విద్యార్థిని పై పిటి మాస్టర్ అత్యాచారం సంఘటన మరవక ముందే తాజాగా మరో సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది.

మధురవాడ ఒక విద్యాసంస్థలో దారుణ లైంగిక వేధింపుల సంఘటన మళ్లీ ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపుతోంది. ఈ తీవ్ర లైంగిక వేధింపుల సంఘటనలో తన కుటుంబానికి చెడ్డ పేరు రాకూడదని ఒక అమాయక విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఆమె ఆత్మహత్య చేసుకుంటూ ముందుగా వాట్సప్ చాటింగ్ ద్వారా సూసైడ్ నోట్ రాసింది. తనకు జరిగిన లైంగిక వేధింపుల సంఘటనలో తాను చదువుకుంటున్న కాలేజీలో విద్యాబుద్ధులు నేర్పించవలసిన ఫ్యాకల్టీ విద్యార్థులతో చేతులు కలిపి లైంగిక వేధింపులకు పాల్పడినట్లు పేర్కొంది. తనలాగే అనేకమంది మహిళా విద్యార్థులు లైంగిక వేధింపులకు నిత్యం బలి అవుతున్నారని తెలిపింది. పోలీసులకు ఫిర్యాదు చేస్తే రహస్యంగా తీసిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో పెట్టి ఆ విద్యార్థిని కుటుంబ పరువును బజారుకీడుస్తామని బెదిరించి లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆత్మహత్య చేసుకున్న బాధిత విద్యార్థిని సూసైడ్ నోట్ లో పేర్కొంది.ఈ ఘటన ఒక్కసారిగా వెలుగు చూడడం తో విద్యార్థులు,తల్లిదండ్రులు బయన్దోళనలు గురయ్యారు. పాఠాలు నేర్పించవలసిన విద్య బుద్ధులే కీచకునికి ఒడిగట్టడం తో తల్లిదండ్రుల్లో తమ పిల్లలు పై ఆందోళన మొదలియింది

గోధుమల స్టాక్ పొజిషన్‌ను తప్పనిసరిగా ప్రకటించాలని ప్రభుత్వం ఆదేశించింది

న్యూఢిల్లీ, మార్చి 29:మొత్తం ఆహార భద్రతను నిర్వహించడానికి మరియు హోర్డింగ్ మరియు నిష్పక్షపటమైన ఊహాగానాలను నిరోధించడానికి, భారత ప్రభుత్వం అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో వ్యాపారులు/టోకు వ్యాపారులు, చిల్లర వ్యాపారులు, పెద్ద చైన్ రిటైలర్లు మరియు ప్రాసెసర్లు తమ గోధుమల స్టాక్ పొజిషన్‌ను ప్రకటించాలని నిర్ణయించింది. పోర్టల్‌లో స్టాక్ క్రమం తప్పకుండా మరియు సరిగ్గా బహిర్గతం చేయబడిందని నిర్ధారించడానికి సంబంధిత అన్ని చట్టపరమైన సంస్థలు.

ఇంకా, రాష్ట్రాలు మరియు జులలోని అన్ని వర్గాల సంస్థలకు గోధుమ స్టాక్ పరిమితి 31.03.2024న ముగుస్తుంది. ఆ తర్వాత, ఎంటిటీలు పోర్టల్‌లో గోధుమ స్టాక్‌ను బహిర్గతం చేయాలి. అన్ని వర్గాల ఎంటిటీల ద్వారా బియ్యం స్టాక్ డిక్లరేషన్ ఇప్పటికే ఉంది. పోర్టల్‌లో నమోదు చేసుకోని ఏదైనా సంస్థ తమను తాము నమోదు చేసుకుని, ప్రతి శుక్రవారం గోధుమలు మరియు బియ్యం స్టాక్‌ను బహిర్గతం చేయడం ప్రారంభించవచ్చు. ఇప్పుడు, అన్ని చట్టపరమైన సంస్థలు తమ గోధుమలు మరియు బియ్యం స్టాక్‌ను క్రమం తప్పకుండా పోర్టల్‌లో ప్రకటించాలి.దేశంలో ధరలను నియంత్రిం చడానికి మరియు సులభంగా లభ్యమయ్యేలా చేయడానికి ఆహార మరియు ప్రజా పంపిణీ శాఖ గోధుమలు మరియు బియ్యం స్టాక్ పొజిషన్‌పై నిశితంగా గమనిస్తోంది

బీఆర్ఎస్‌కు మరో షాక్.. కాంగ్రెస్‌లో చేరిన మాజీ మేయర్..

నిజామాబాద్, మార్చి 29:ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన అందిస్తున్న రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ లో చేరానని మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం తెలిపారు. అకుంఠిత దీక్షాప రులు.. పట్టు వదలని విక్రమార్కులు?తెలంగాణ ప్రజల పరిపూర్ణ దీవెనలు కలిగి ఉన్న ప్రజా సేవకులు.. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పాలనకు ఆకర్షితులై నిజామాబాద్ నగర బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు, నాయకులతో కలిసి తాను కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. శుక్రవారం హైదరాబాద్ లో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో మాజీ మేయర్ ఆకుల సుజాత ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

మాజీ కార్పొరేటర్ కెప్టెన్ తేజస్విని శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కోఆప్షన్ సభ్యులు టి చంద్రకళ, అంత రెడ్డి లతా దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ లు వై.గంగామణి నరేందర్ గౌడ్, గోపు సుగుణ లక్ష్మణ్, పుప్పాల విజయ బాజన్న, శ్రీహరి నాయక్, మాజీ కార్పొరేటర్ పంచ రెడ్డి సూరి, మాజీ కార్పొరేటర్ పోతుల పురుషోత్తం, జెండా బాలాజీ, ఆలయ మాజీ చైర్మన్ ముత్యాల ప్రకాష్, 6వ డివిజన్ అధ్యక్షులు చిన్నంగారి గంగారెడ్డి, రియల్ ఎస్టేట్ అధ్యక్షులు ఎద్దండి మధుసూదన్ రెడ్డి, మావూరి పెద్దులు, సలేందర్ బాబురావు, జాగృతి నాయకులు చింతకాయల రంజిత అపర్ణ, మాజీ పురం సభ్యులు ఎలదండి కృష్ణ, డివిజన్ అధ్యక్షులు మాకు రవి, గంగస్థాన్ ముస్నూరు కాపు సంఘం అధ్యక్షులు రమేష్, బీసీ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు వీర్ కుమార్ లు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

79 స్టాఫ్ కోర్సుకు హాజరైన భారత సాయుధ దళాల భవిష్యత్తు నాయకత్వం

న్యూఢిల్లీ, మార్చి 29:చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ అడ్మిరల్ ఆర్ హరి కుమార్ 28 మార్చి 2024న DSSC, వెల్లింగ్‌టన్‌ని సందర్శించారు మరియు 79 స్టాఫ్ కోర్స్‌కు హాజరైన భారత సాయుధ దళాల భవిష్యత్తు నాయకత్వం గురించి ప్రసంగించారు. నేవల్ స్టాఫ్ చీఫ్ ఆఫ్ ఇండియా సముద్ర వారసత్వం మరియు హిందూ మహాసముద్ర ప్రాంతంలో సముద్ర స్వరూపాన్ని స్థాపించడంలో దేశ భౌగోళిక ప్రాముఖ్యతపై వెలుగుని చ్చారు. ఆత్మనిర్భర్త సిద్ధాంతాలను అమలు చేసే పోరాటానికి సిద్ధంగా ఉన్న, విశ్వసనీయమైన, సమ్మిళిత మరియు భవిష్యత్తు-నిరూపణ శక్తిగా భారత నావికా దళం రూపాంతరం చెందడాన్ని ఆయన హైలైట్ చేశారు. అడ్మిరల్ ఆర్ హరి కుమార్, యాంటీ పైరసీ మిషన్‌లతో సహా భారత నావికాదళం ను కూడా అతను నొక్కి చెప్పాడు. ఇటీవల నిర్వహించిన కొన్ని కార్యకలాపాల గురించి వివరిం చారు. భారతదేశ వాణిజ్యం మరియు ఇతర సముద్ర ప్రయోజనాలను పరిరక్షించడంలో నౌకాదళం నిర్వహించే కీలక పాత్రపై ఆయన దృష్టి సారించారు. జాతీయ సైనిక లక్ష్యాల ను సాధించడానికి సాయుధ దళాలలో ఉమ్మడి మరియు ఏకీకరణ యొక్క ప్రాముఖ్యత

కడియం వచ్చారు.. జర జాగ్రత్త.. కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ నేతలు హితవు

-పార్టీ మారిన కడియం పై వరంగల్ నేతలు గరంగరం
-అప్పుడు చంద్రబాబుని, ఇప్పుడు కెసిఆర్ ను
-బ్లాక్ మెయిల్ చేసిన నేత అంటూ ఆరోపణలు
-ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్
-కడియం కోసం ఎంతో మంది నేతలను వదుకున్న కెసిఆర్
-కృతజ్ఞత లేని కడియం అంటూ ఆగ్రహం

వరంగల్, మార్చి 29: కడియం శ్రీహరి పార్టీ మార్పు పై బీఆర్ఎస్ నేతలు మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, పెద్ద సుదర్శన్ రెడ్డి మండిపడ్డారు. హన్మకొండ పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నేతలు జాగ్రత్తగా ఉండాలని హితువు పలికారు. టీడీపీలో పని చేసిన సమయంలో చంద్రబాబును బ్లాక్ మెయిన్ చేసి పదవులు తీసుకున్న చరిత్ర కడియం శ్రీహరి ది అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. నిస్వార్థంతో బీఆర్ఎస్ పార్టీలోకి తీసుకుంటే.. బీఆర్ఎస్ లో అదే విధానాలు అమలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ లో ఉన్న విజయరామారావు, దొమ్మాటి సాంబయ్య, ఎంపీ దయాకర్, అరూరి రమేష్, రాజయ్యలను బయటకు వెళ్ళేలా చేశారు కడియం శ్రీహరి అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కై కుట్రలు చేసి పార్టీకి ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి నిజాయితీపరుడు అయితే తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

కడియం సీనియార్టీని గౌరవించి డిప్యూటీ సీఎం చేస్తే ఇంతటి దిగజారుడుకు పనికి చేస్తావా.. అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీతో పార్టీలు మాట్లాడుతున్న మోసం చేసిన కడియం శ్రీహరి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని తెలిపారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్యాకేజీ మాట్లాడుతున్న కాంగ్రెస్ నుంచి పోటీలో నిలబడాలని కోరారు.

పెద్దపల్లిలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు

కరీంనగర్, మార్చి 29: తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతి, పెద్దపల్లి పార్లమెంట్ ఉపాధ్యక్షులు అందె భాస్కరాచారి పార్టీ జెండా ఎగురవేసి అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా అక్కపాక తిరుపతి మాట్లాడుతూ? 42సంవత్సరాల క్రితం బడుగు బలహీన వర్గాలకు బాసటగా స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు పార్టీకి అంకురార్పణ చేసారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాధికారం కల్పించే లక్ష్యంతో నాడు ఎన్టీఆర్ పెట్టిన పార్టీ నేటికీ బడుగు, బలహీన వర్గాల మదిలో చెరగని ముద్రవేసిందన్నారు.

పేదవాడు అర్థాకలితో అలమటిస్తున్న తరుణంలో రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి పేదవారి ఆకలి తీర్చారన్నారు. సగం ధరకే జనతా వస్త్రాలు, అందరికీ పక్కా ఇళ్ల నిర్మాణం, తదితర సంక్షేమ పథకాలు అందించారన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళ అనే నినాదంతో ఏర్పడిన పార్టీ రాబోయే రోజుల్లో తెలంగాణలో పూర్వవైభవం దిశగా అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ ఇంచార్జి అందె భాస్కరాచారి, పెద్దపల్లి పార్లమెంట్ కార్యదర్శి కోల కిషన్ రావు, టౌన్ అధ్యక్షులు కొప్పుల మురళి, పెద్దపెల్లి మండల అధ్యక్షులు కలవేణ రాజేశం, కమాన్ పూర్ మండల అధ్యక్షులు కీర్తి సత్యనారాయణ, రామగిరి మండల అధ్యక్షులు కంటిపూడి రామకృష్ణ, నాయకులు విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి మాజీ మేయర్ సుజాత

నిజామాబాద్, మార్చి 29: నిజామాబాద్ మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం (శుక్రవారం) కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, మాజీ మంత్రి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం, 20 మంది బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ ముఖ్య నేతలు కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు.

అసెంబ్లీ ఎన్నికల తర్వాత నిజామాబాదులో బీఆర్ఎస్ ఖాళీ అయింది. మాజీ ఎమ్మెల్యే గణేష్ బీగల ముఖ్య అనుచరులు, ప్రధాన క్యాడర్ కాంగ్రెస్ లో చేరిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ నుంచి ఒక్కొక్కరు కాంగ్రెస్‌లో చేరుతున్నారు. కొద్దిరోజుల క్రితం ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అనంతరం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమానికి మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం, బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు దూరంగా ఉన్నారు. కొంత కాలంగా బీఆర్ఎస్‌లో అసంతృప్తిగా ఉన్న నేతలు కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు.

అత్యాధునిక సోలార్ ప్యానెల్ తయారీ ఫ్యాక్టరీని ప్రారంభించిన లుమినస్ పవర్ టెక్నాలజీస్

హైదరాబాద్, మార్చి 29:సస్టైనబిలిటీ అండ్ సౌరశక్తి ప్రయత్నాలను బలోపేతం చేయడంలో భారీ ముందడుగు వేస్తూ భారతదేశంలోని ప్రముఖ ఎనర్జీ సొల్యూషన్స్ కంపెనీ లుమినస్ పవర్ టెక్నాలజీస్ ఉత్తరాఖండ్‌లోని రుద్రాపూర్‌లో పరిత్రమలోనే మొదటి సోలార్ ప్యానల్ ఫ్యాక్టరీని ప్రారంభించింది. సానుకూల మార్పు కోసం ఉత్ప్రేరకం కావడానికి తోడ్పడుతూ ప్రతిష్టాత్మక పిఎం సూర్యోదయ యోజన ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి వివరించిన విధంగా దేశం సోలార్ విజన్, సుస్థిరత లక్ష్యాలతో ఈ ప్రయత్నం సమలేఖనం చేయబడింది.

ఈసందర్భంగా లుమినస్ పవర్ టెక్నాలజీస్ ఎండి అండ్ సీఈఓ ప్రీతి బజాజ్ మాట్లాడుతూ రుద్రపూర్‌లోని గ్రీన్ సోలార్ ప్యానెల్ ఫ్యాక్టరీ భారతదేశం నెట్-జీరో మార్గంలో పెద్ద పాత్ర పోషించే దిశగా లుమినస్ వేసిన ఒక ముందడుగన్నారు. ఈ కొత్త ఉత్పాదక సదుపాయంలో తమ పెట్టుబడి సస్టైనబుల్ పద్ధతులను ప్రోత్సహించడంలో, కార్బన్ పాదముద్రను తగ్గించడంలో తమ అచంచలమైన అంకితభావాన్ని నొక్కి చెబుతుందన్నారు. సోలార్ తమ వ్యాపారంలో ముఖ్యమైన భాగంగా ఉంటుందన్నారు.

షైడర్ ఎలక్ట్రిక్, ఎగ్జిక్యూటివ్ విపి ఇంటర్నేషనల్ ఆపరేషన్స్ అండ్ లుమినస్ బోర్డ్ చైర్మన్ మనీష్ పంత్ మాట్లాడుతూ ఇటీవలి సంవత్సరాలలో సౌర విద్యుత్ సామర్థ్యం అభివృద్ధిలో భారతదేశం అద్భుతమైన పురోగతిని సాధించిందన్నారు. ముఖ్యంగా కోటి కుటుంబాలకు సోలార్ రూఫ్-టాప్ అందించాలనే లక్ష్యంతో ప్రధాన మంత్రి సూర్యోదయ యోజన పథకం పరిచయంతో భారత ప్రభుత్వం ప్రధాన పాత్ర పోషించిందన్నారు.

బీఆర్ఎస్‌కు షాకుల మీద షాకులు

-కాంగ్రెస్ లో చేరనున్నా ఎమ్మెల్యే కడియం శ్రీహరి తన కూతురు కావ్య
-ప్రభాకర్‌రావు ఆదేశించారు రాధాకిషన్ అమలు చేశారు

వరంగల్ మార్చ్ 29 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: పార్లమెంట్ ఎన్నికల ముందు బీఆర్ఎస్ కు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే కీలక నేతలందరూ వరుసగా కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో చేరుతున్న విషయం తెలిసిందే. నేడు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ లో చేరనున్నారు. తన కూతురు కావ్య సహా సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. వరంగల్ పార్లమెంట్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఇద్దరిలో ఒకరికి ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉంది. కాంగ్రెస్‌లో కడియం చేరికతో రాజకీయ సమీకరణాలు మారనున్నాయి. కడియం శ్రీహరి బీఆర్ఎస్ ను వీడటంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆ పార్టీకి గట్టి దెబ్బే తగిలే అవకాశం ఉంది. ఇప్పటికే పలువురు నేతలు పార్టీని వీడారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ అధిష్టానం.. లోక్‌సభ ఎన్నికల్లో అభ్యర్థి కోసం సెర్చ్ చేస్తోంది .ఇదేకోవలో వరంగల్ లోక్‌సభ అభ్యర్థి కడియం కావ్య కూడా బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరనున్నారు. వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు కడియం కావ్య స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్‌కు ఈ విషయంపై కావ్య లేఖ రాశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, పార్టీకి జనాదరణ కరువైన నేపథ్యంలో ఎంపీ ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకుంటున్నట్టు కావ్య ప్రకటించారు. ఈ క్రమంలోనే స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూడా కాంగ్రెస్‌లో చేరనున్నారు. పార్లమెంట్ బరిలో వరంగల్ కాంగ్రెస్ నుంచి కడియం శ్రీహరి లేదా కావ్యకు టికెట్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

రిలయన్స్ డిజిటల్‌లో షాట్ సర్క్యూట్.. చెలరేగిన మంటలు

వరంగల్, మార్చి 29: వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ సెంటర్‌లోని జకోటియా గ్రాండ్ సెంట్రల్ (రిలయన్స్ డిజిటల్) భవనంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకున్నాయి. రిలయన్స్ డిజిటల్ ఉన్న భవనంలో (గురువారం) రాత్రి 7 గంటల ప్రాంతంలో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి కాంప్లెక్స్ మొత్తం దగ్ధమైంది. స్థానికులు ఫైర్ ఇంజన్‌కు ఫోన్ చేయడంతో రెండు ఫైరింజన్లు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశాయి. షార్ట్ సర్క్యూట్ జరిగిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

అధికారంలో ఉన్నప్పుడు ఆత్మగౌరవం దెబ్బతినలేదా?.. బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ ఫైర్

హైదరాబాద్, మార్చి 29:బీఆర్ఎస్ పార్టీకి సీనియర్లు రాజీనామా చేసి వెళ్లడం పట్ల దాసోజు శ్రవణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బెల్లం దగ్గరకు ఈగలు పోయినట్టుగా.. నీళ్లు వస్తే కప్పలు చేరినట్టుగా ఇవాళ అధికారంలోకి రావడంతో పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నారని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీని వదిలేసి కాంగ్రెస్ మత్తడిలోకి దూకుతున్నారని చెప్పారు. పార్టీని వీడుతున్న సమయంలో వాళ్లందరూ ఆత్మగౌరవం గురించి మాట్లాడటం బాధగా ఉందని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం నాడు కే కేశవరావు కుమారుడు విప్లవ్ కుమార్‌తో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.

అధికారంలో ఉన్నన్ని రోజులు వీళ్లెవరికీ ఆత్మగౌరవం గుర్తు రాలేదని దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. అధికారం పోయిన మూణ్నెళ్లలోనే చాలామంది నేతలు ఆగమాగమవుతూ సాకులు చెబుతూ పార్టీని వీడుతున్నారని అన్నారు. ఆత్మగౌరవం దెబ్బతిన్నదని.. అపాయింట్‌మెంట్లు ఇవ్వడం లేదంటూ బీఆర్ఎస్ పార్టీపై దాడి చేసేందుకు దుర్మార్గపు ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుగ్గ కార్లలో తిరిగి.. పదేండ్లు అధికారంతో వచ్చిన హోదా, డబ్బు, అధికారాన్ని అన్ని రకాలుగా వాడుకుని దాటవేత ధోరణికి పాల్పడుతున్నారని విమర్శించారు.

అధికారంలో ఉన్నప్పుడు ఒక్కసారి కూడా ఆత్మగౌరవం అంశాన్ని లేవనెత్తని మీరు.. అధికారం పోగానే ఆత్మగౌరవం అనే ప్రశ్న పట్టుకురావడం ఎంతవరకు సమంజసమని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను దాసోజు శ్రవణ్ ప్రశ్నించారు. ఇది వాళ్ల అవకాశవాద రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. దివాంచీ బార్ దగ్గర బీడీలు అమ్ముకునేటోడు అని దానం నాగేందర్‌ను టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అంతకంటే ఆత్మగౌరవాన్ని కించపరిచే కామెంట్ ఏదైనా ఉంటుందా? అని ప్రశ్నించారు. బీడీలు అమ్ముకునేందుకు కూడా పనికిరాడు అంటూ అవమానించి.. ఆత్మన్యూనత భావంలోకి నెట్టివేసిన రేవంత్ రెడ్డి పంచన చేరే ప్రయత్నం చేసేటప్పుడు ఆత్మగౌరవం గుర్తురావడం లేదా? అని ప్రశ్నించారు.

‘ ఒక్కనాడు కూడా కేటీఆర్ నిన్ను బీడీలు అమ్ముకునేటోడు అని అనలేదే.. కేటీఆర్ ఎప్పుడూ నీ భూకబ్జాల గురించి మాట్లాడలేదే.. కేటీఆర్ ఒక్కనాడు కూడా ఏరకంగా అగౌరవపరచినట్టు కనబడలేదే.. కేసీఆర్ అయితే కన్నకొడుకు లెక్క చూసుకున్నడు.. అందుకే కేసీఆర్ నాకు దేవుడు లాంటి వాడు అని నువ్వే అంటుంటవ్.. చుట్టూ ఉన్నవాళ్ల కోసం దేవుడిని వదిలేస్తావా? దేవుడి కోసం దేవుడి దగ్గర ఉంటావా?’ అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్‌లోకి వచ్చారు.. బీఆర్ఎస్ కష్టకాలంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌లోకి వెళ్తున్నారు.. ఇంతకంటే నీచమైన అవకాశవాద రాజకీయం ఇంకోటి ఏదైనా ఉంటుందా? అని ప్రశ్నించారు. కన్నతండ్రిలా వ్యవహరించిన కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచి పార్టీ వీడటం ఎంతవరకు న్యాయమో నాగేందర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దానం నాగేందర్ వైఎస్సార్ కూడా కాళ్లు మొక్కలేదు.. కానీ అనేకసార్లు కేసీఆర్ కాళ్లు మొక్కిండు.. మరి నిజంగానే కేసీఆర్ అవమాన పరిచేలా వ్యవహరించి ఉంటే.. ఆయన కాళ్లు మొక్కేవాడా? అని ప్రశ్నించారు.

దానం నాగేందర్‌తో పాటు కే కేశవరావు, కడియం శ్రీహరిపైనా దాసోజు శ్రవణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని పదవులు అనుభవించి.. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వదిలివెళ్లడం ఏంటని ప్రశ్నించారు. ఏ మాత్రం ఇంగితం ఉన్నా బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పదవులకు రాజీనామా చేసి వెళ్లాలని డిమాండ్ చేశారు. మీకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేసేందుకు సిద్ధమైన దానం నాగేందర్‌పై కూడా దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. అసలు ఆయనకు ఎవరు సలహాలు ఇస్తున్నారో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ఒక దాంట్లో ఓడిపోయినా.. మరొకటి ఉంటుందని ఆయన భావిస్తున్నట్లు ఉన్నారని అన్నారు. ఒక పార్టీ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై దానికి రాజీనామా చేయకుండా.. మరో పార్టీ నుంచి పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తే ఆటోమేటిగ్గా అనర్హత వేటు పడుతుందని తెలియజేశారు. ఒకేసారి రెండు పడవల మీద ప్రయాణం చేయాలని అనుకుంటున్నారు.. కానీ రెండింట్లోనూ మునక తప్పదని ఆయన విమర్శించారు. ఖైరతాబాద్ ప్రజలు, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టడం ఖాయమని జోస్యం చెప్పారు.

అలక వీడిన రాథోడ్ రమేష్

ఆదిలాబాద్, మార్చి 29: బిజెపి సీనియర్ నేత, మాజీ ఎంపీ రాథోడ్తోతో ఉన్న రాథోడ్ రమేష్ లంబాడాల రమేష్ ఎట్టకేలకు అలక వీడి ప్రచాంలో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. అదిలాబాద్ ఎంపీ టికెట్ కోసం ఆశించి భంగపడ్డ బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ పార్టీ కార్యక్రమాలకు కొంతకాలంగా దూరంగా ఉంటున్నారు. ఎంపీ టికెట్టును గోడం నగేష్ కు కేటాయించడంపై అసంతృఎతరఫున స్వతంత్రంగా పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు.

పార్టీ అధిష్టానం రంగంలోకి దిగ్గి నచ్చజెప్పడంతో పాటు శుక్రవారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, బిజెపి ఎంపీ అభ్యర్థి గోడెం నగేష్ పార్టీ నేతలు ఉట్నూర్ లోని రాథోడ్ రమేష్ ఇంటికి వెళ్లి అల్పాహారం చేశారు. ముమ్ముందు పార్టీలో సముచిత స్థానం ఇస్తామని పార్టీ పెద్దలు నచ్చజెప్పడంతో గొడెం నగేష్ తో కలిసి బిజెపి తర ఫున ఎన్నికల ప్రచారంలో పాలొనేందుకు అంగీకరించారు. అయితే సిట్టింగ్ ఎంపీ సోయం బాపురావు మాత్రం తిరుగుబాటు అభ్యర్థిగా రంగంలో ఉంటానని స్పష్టం చేశారు. ఢిల్లీలో ఉంటున్న బాపురావు ను ఢిల్లీ పెద్దలు బుజ్జగిస్తున్నట్టు తెలిసింది.

నా కోసం ఒక మంత్రి పదవి రిజర్వ్ చేసి పెట్టారట : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్, మార్చి 29: ఇవాళ సోషల్ మీడియా ఫ్రీగా ఉంది కాబట్టి ఇష్టమొచ్చినట్లు పుకార్లు సృష్టిస్తున్నారు.. వాళ్లు పార్టీ మారుతున్నారు.. వీళ్లు పార్టీ మారుతున్నారు అని రూమర్స్ వ్యాప్తి చేస్తున్నారు అని మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ధ్వజమెత్తారు. మా జిల్లాలో నా కోసం ఒక మంత్రి పదవికి రిజర్వ్ చేసి పెట్టారట. నా కుమారుడు కార్తీక్ రెడ్డి చెప్పిన మాదిరిగా చివరి శ్వాస వరకు కేసీఆర్ వెంటే ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంలో సబిత పాల్గొని ప్రసంగించారు.

తోటి ఎమ్మెల్యేలు చేవెళ్ల చెల్లెమ్మ అన్నప్పుడల్లా నా మనసు పులకరించిపోతోంది. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం. గత 20 ఏండ్ల నుంచి మిమ్మల్ని చూస్తున్నాను. ప్రతిపక్షంలో ఉండి ఎలా పోరాటం చేయాలో మీకు అందరికీ తెలుసు. ప్రజల కోసం పని చేయాలి. ఈ ఎన్నికల్లో మన పార్లమెంట్ ఏరియాలో ఏమన్న ఇబ్బంది ఉంటే చెప్పండి.. పరుగెత్తుకువస్తాం. కేసులకు భయపడేది లేదు. మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో చిన్న తట్టు తాకింది.. దాంతో వెనక్కి వెళ్లాల్సిన అసవరం లేదు. గట్టిగా పని చేసి కాసానిని గెలిపించి, కేసీఆర్ రుణం తీర్చుకుందాం. విశ్వేశ్వర్ రెడ్డి, రంజిత్ రెడ్డి ఎవరో మనకు తెలియకపోయినా కేసీఆర్ పంపించారు.. మనం గెలిపించాం. అంతో ఇంతో కాసాని మనతో మమేకమై పని చేస్తూ వస్తున్నారు. ఈ రోజు బడుగుల గొంతుక పార్లమెంట్‌లో వినిపించాలంటే ఆయనను గెలిపించాలి. కార్యకర్తల శక్తి ఏంటో ఇప్పుడు చూపించాలి. కేసీఆర్ అంటే ఏంటి..? కేసీఆర్ సైన్యం ఏంటో చూపించాలి. మాకు వచ్చిన మెజార్టీ కంటే కాసానికి డబుల్ మెజార్టీ రావాలి. ఇవాళ పార్టీ మారుతున్న వారంతా మానవత్వం లేని వారు అని సబిత ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇది ఆకులు రాలే కాలం.. అలా పనికిరాని ఆకులు పార్టీ నుంచి వెళ్లిపోతున్నాయి : హరీశ్‌రావు

సిద్దిపేట, మార్చి 29: కష్టకాలంలో బీఆర్ఎస్ పార్టీని వీడుతున్న నాయకులపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పవర్ బ్రోకర్లు, అవకాశవాదులు పార్టీని విడిచి వెళ్లిపోతున్నారని, అలాంటి వారంతా పనికిరాని ఆకుల మాదిరిగా పార్టీని వీడుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. దుబ్బాకలో ఏర్పాటు చేసిన మెదక్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు.ఇవాళ మన పార్టీ నుంచి కొంతమంది నాయకులు బయటకు పోతున్నారు.. కార్యకర్తలు ఎవరూ వెళ్లడం లేదు. ఎవరైతే మధ్యలో మన పార్టీలోకి వచ్చారో.. పవర్ బ్రోకర్లు, అవకాశవాదులు పార్టీని విడిచి వెళ్లిపోతున్నారు. ఇప్పుడు ఎవడైతే పార్టీ నుంచి పోయారో.. రేపు కాళ్లు మొక్కినా పార్టీలోకి రానిచ్చేది లేదని పార్టీ నిర్ణయం తీసుకున్నది. ఎట్టి పరిస్థితుల్లో వారిని పార్టీలోకి రానిచ్చే పరిస్థితి లేదు. కష్టకాలంలో పార్టీకి ద్రోహం చేస్తే కన్నతల్లికి ద్రోహం చేసినట్టే. ఇది అన్యాయం కాదా..? ఏం తక్కువ చేసింది పార్టీ వారికి.. అన్ని అవకాశాలు ఇచ్చింది. పార్టీకి అండగా నిలబడ్డ నాయకులను, కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటాం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

ఇది ఆకులు రాలేకాలం.. ఇప్పుడు అట్లనే మన పార్టీలో నుంచి కొన్ని పనికిరాని ఆకులు చెత్తకుప్పలో కలిసిపోతున్నాయి. ఆకులు పోయాక మళ్లీ కొత్త చిగురు వచ్చి ఆ చెట్టు వికసిస్తుంది. కొన్ని ఆకులు పోయినట్టు కొంతమంది నాయకులు పోవచ్చు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంతకాలం బీఆర్ఎస్ పార్టీ ఉంటది. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల కోసం, ఈ ప్రాంతం కోసం పని చేసేపార్టీ. అసలు రేవంత్ రెడ్డి జై తెలంగాణ అన్నాడా..? ఉద్యమంలో జై తెలంగాణ అనలేదు. ఇప్పుడు కూడా అనడం లేదు. కనీసం ఏనాడైనా అమరవీరుల స్థూపం వద్ద రెండు పూలు పెట్టలేదు. తెలంగాణ మీద ప్రేమ లేదు ఆయనకు. తెలంగాణ కోసం పోరాడింది మనం. రాజకీయంగా లబ్ధి పొందేందుకు వారు దుష్ప్రచారం చేస్తున్నారు. దుబ్బాక బీఆర్ఎస్ అడ్డా.. మెదక్ ఎంపీ స్థానంలో ఇప్పుడు కూడా బీఆర్ఎస్ గెలిచి తీరాల్సిందే. తెలంగాణ ఉద్యమం జరిగే సమయంలో పట్టున పది మంది లేకున్నా.. కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించి.. రానే రాదు కానే కాదు అన్న తెలంగాణ తెచ్చి పెట్టిండు. తెలంగాణ వస్తదంటే ఆ రోజు ఎవరూ నమ్మలేదు.. కానీ కేసీఆర్ తెలంగాణను తెచ్చిపెట్టిండు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

అత్యున్నత ఈఎస్జీ రేటింగ్‌ను సాధించిన వెల్‌స్పన్ లివింగ్ లిమిటెడ్

హైదరాబాద్, మార్చి 29: హోమ్ టెక్స్‌టైల్స్‌లో గ్లోబల్ లీడర్‌గా ఉన్న వెల్‌స్పన్ లివింగ్ లిమిటెడ్, 2023 కోసం తమ తాజా ఎస్ అండ్ పీ గ్లోబల్ ? కార్పొరేట్ సస్టైనబిలిటీ అసెస్‌మెంట్ (సీఎస్ఏ) స్కోర్‌లను ప్రకటించింది. ఈసందర్భంగా వెల్‌స్పన్ లివింగ్ లిమిటెడ్ సీఈఓ అండ్ ఎండి దీపాలి గోయెంకా మాట్లాడుతూ డబ్ల్యూఎల్ఎల్ వద్ద తాము చేసే ప్రతి అంశంలోనూ ఈఎస్జీ ప్రధానమైనదన్నారు. ఎస్ అండ్ పీ గ్లోబల్ ఈఎస్జీ స్కోర్‌లలో గణనీయమైన మెరుగుదల తమ ప్రయత్నాలకు నిదర్శనమన్నారు.

టెక్స్‌టైల్, దుస్తులు అండ్ లగ్జరీ వస్తువుల విభాగంలో భారతదేశం నుండి అత్యధిక రేటింగ్ పొందిన కంపెనీ కావడం పర్యావరణ సారథ్యం, సామాజిక బాధ్యత, పారదర్శక పాలనలో పరిత్రమను నడిపించాలనే తమ నిబద్ధతను నొక్కి చెబుతుందన్నారు. వెల్‌స్పన్ లివింగ్ లిమిటెడ్ సిఎఫ్ఓ సంజయ్ గుప్తా మాట్లాడుతూ అన్ని రంగాలలో తమ మెరుగైన స్కోర్లు సస్టైనబిలిటీ పట్ల తమ సమగ్ర విధానాన్ని ప్రదర్శిస్తాయన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి, కమ్యూనిటీలను ఉద్ధరించడానికి తమ సమిష్టి ప్రయత్నాలతో ఇది సాధ్యమవుతుందన్నారు.



డీఓటీ అడ్వైజరీ.. టెలికంశాఖ పేరిట ఫేక్ కాల్స్.. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 29:రోజురోజుకు ఆన్ లైన్ మోసాలు పెరిగిపోతున్నాయి. సైబర్ మోసగాళ్లు మొబైల్ ఫోన్ల యూజర్లకు ఫోన్ చేసి..చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న కారణంతో మొబైల్ నంబర్ డిస్ కనెక్ట్ చేస్తామని బెదిరిస్తున్నారు. దీనిపై కేంద్ర టెలికం శాఖ (డీవోటీ) మొబైల్ ఫోన్ యూజర్లకు అడ్వైజరీ జారీ చేస్తూ ఇవన్నీ ఫేక్ కాల్స్ అని స్పష్టం చేసింది. అటువంటి ఫోన్ కాల్స్ రాగానే రిపోర్ట్ చేయాలని సూచించింది. విదేశీ మొబైల్ ఫోన్ నంబర్ల నుంచి వాట్సాప్ కాల్ చేసి మొబైల్ యూజర్లను తాము ప్రభుత్వాధికారులం అని నమ్మిస్తున్నారని శుక్రవారం జారీ చేసిన అడ్వైజరీలో తెలిపింది.

ఇటువంటి కాల్స్ చేసిన సైబర్ మోసగాళ్లు.. యూజర్ల వ్యక్తిగత సమాచారం తస్కరించి ఆన్ లైన్ మోసాలకు పాల్పడుతుంటారని టెలికం శాఖ హెచ్చరించింది. టెలికం శాఖ తరపున ఫోన్ చేయడానికి తాము ఎవరికీ బాధ్యతలు అప్పగించలేదని స్పష్టం చేసింది. ఇటువంటి ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి సమాచారం షేర్ చేసుకోవద్దని డీవోటీ వివరించింది.

మొబైల్ ఫోన్ యూజర్లు తమకు వచ్చిన మోసపూరిత ఫోన్ కాల్స్ విషయమై వెంటనే సంచార్ సాథీ ఎల్లోంలర్ (www.sancharsathi.gov.inలో ఫిర్యాదు చేయాలని డీవోటీ పేర్కొంది. ఇదే వెబ్ సైట్ లో 'నో యువర్ మొబైల్ కనెక్షన్' అనే ఆప్షన్ క్లిక్ చేసి యూజర్లు తమ ఫోన్ కనెక్షన్ల వివరాలు తెలుసుకోవచ్చునని స్పష్టం చేసింది. ఇప్పటికే సైబర్ మోసాల భారీన పడితే 1930 హెల్ప్ లైన్ నంబర్ కి ఫోన్ చేయాలని, www.cybercrime.gov.inవెబ్ సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించింది.

వజ్రాలు దొంగలించిన వ్యక్తిపై కేసు నమోదు

హైదరాబాద్, మార్చి 29: పనిచేస్తున్న ఇంట్లో వజ్రాభరణాలు తస్కరించిన వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదయింది. వివరాల్లోకి వెళ్తే..బంజారా హిల్స్ రోడ్ నెం 12లో నివాసం ఉంటున్న యష్ లల్వానీ అనే వ్యాపారి ఇంట్లో మూడేళ్లుగా బీహార్‌కు చెందిన సాహెబ్ కుమార్(21) పని మనిషిగా చేస్తున్నాడు. ఇటీవల యష్ లల్వానీ తల్లికి చెందిన 3 వజ్రపు ఉంగరాల జతలు బీరువాలో పెట్టారు. పది రోజుల తర్వాత చూడగా బీరువాలో పెట్టిన ఉంగరాలు కనిపించలేదు.

అన్ని ప్రాంతాల్లో గాలించినా ప్రయోజనం లేకపోవడంతో సీసీ ఫుటేజీలను పరిశీలించడంతో పనిమనిషి సాహెబ్ కుమార్ గదిలోకి వెళ్లినట్లు కనిపించింది. దీంతో అతడిపై అనుమానం వ్యక్తం చేస్తూ యష్ లల్వానీ శుక్రవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఐపీసీ 381 సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కొత్తగా 20 ఫిల్లింగ్ స్టేషన్లు.. అదనంగా 250 ట్యాంకర్లు, డ్రైవర్లు

-రాత్రుల్లో నీటి సరఫరాకు ప్రత్యేక షిఫ్ట్

ట్యాంకర్ల డిమాండ్ దృష్ట్యా జలమండలి కీలక నిర్ణయం

వివరాలు వెల్లడించిన పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్

హైదరాబాద్, మార్చి 29: ఒకవైపు తీవ్రమైన ఎండలు..మరోవైపు భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో తాగునీటికి యమ డిమాండ్ ఏర్పడింది. ప్రధానంగా వెస్ట్‌జోన్‌లో వాటర్ ట్యాంకర్లకు విపరీతమైన రద్దీ ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే జలమండలి కీలక నిర్ణయం తీసుకున్నది. వచ్చే నెల మొదటి వారం నుంచి 24 గంటల పాటు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తామని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ వెల్లడించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో వేసవి కార్యాచరణ, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాపై గురువారం జలమండలి ఎండీ సుదర్శన్‌రెడ్డితో కలిసి దానకిశోర్ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

గతేడాదితో పోలిస్తే ఈ సారి ట్యాంకర్ల డిమాండ్ 50 శాతం పెరిగిందని దానకిశోర్ వివరించారు. వినియోగదారుల నుంచి వచ్చే డిమాండ్‌ను తట్టుకునేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రోజుకు 9వేల ట్రిప్పుల నీరు సరఫరా చేసేలా యాక్షన్ ప్లాన్ రూపొందించినట్లు వివరించారు. వాణిజ్య అవసరాలకు నీరు సరఫరా చేసేందుకు ప్రత్యేకంగా నైట్‌షిఫ్ట్ ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఫిల్లింగ్ స్టేషన్ నుంచి వాణిజ్య వినియోగదారుల కోసం 300 అదనపు ట్రిప్పులు సరఫరా చేస్తామన్నారు. ఇందుకోసం 250 కొత్త ట్యాంకర్లు సమకూర్చుకుంటున్నట్లు చెప్పారు. జీహెచ్ఎంసీ, ఇతర మార్గాల ద్వారా 250 మంది డ్రైవర్లను తీసుకుంటామన్నారు.

బుక్ చేసిన 24 గంటల్లో నీరు సరఫరా చేయాలి

ఏప్రిల్ మొదటి వారం నాటికి అదనంగా ఫిల్లింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు దానకిశోర్ తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఆరు, జీహెచ్ఎంసీ అవతల ఓఆర్ఆర్ పరిధిలో కూడా భవిష్యత్ అవసరాల నిమిత్తం 7 డివిజన్లలో డివిజన్‌కు ఒకటి చొప్పున 14 మొత్తం 20 కొత్త ఫిల్లింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నారు. ట్యాంకర్ బుక్ చేసిన 24 గంటల్లో నీటి సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఒకవేళ ఆలస్యమైతే ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందించాలన్నారు. ఈ సమీక్షలో జలమండలి ఈడీ సత్యనారాయణ, డైరెక్టర్లు ప్రవీణ్‌కుమార్, రవికుమార్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందినబడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సీనియర్ ప్రొఫెసర్ వి.అప్పారావు

హైదరాబాద్, మార్చి 29:ఉస్మానియా యూనివర్సిటీ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన వార్షిక బడ్జెట్‌ను గురువారం నిర్వహించిన అకాడమీ సెనేట్ సమావేశంలో ప్రవేశపెట్టారు. ఓయూ బడ్జెట్‌లో మొత్తం ఆదాయం రూ.718.86 కోట్లుగా చూపెట్టారు. గత ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి రూ. 32.91 కోట్ల ఓపెనింగ్ బ్యాలెన్స్‌తో కలిపి మొత్తం రూ.751.77 కోట్ల నిధులు అందుబాటులో ఉండగా, వ్యయం రూ.796.45 కోట్లుగా చూపెట్టారు. రూ.44.68 కోట్ల లోటుతో బడ్జెట్‌ను ఆమోదించారు.

ఇందులో ప్రభుత్వం ఇచ్చే బ్లాక్ గ్రాంట్ రూ.487.03 కోట్లు, మిగిలిన నిధులను యూనివర్సిటీ అంతర్గతంగా సమకూర్చుకోనుంది. ఓయూ పరిపాలనా భవనంలోని సెనేట్ హాల్‌లో అకాడమిక్ సెనేట్ జరిగిన సమావేశంలో వీసీ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికను చదివి వినిపించారు. ఈ నివేదికలో గత సంవత్సరంలో చేపట్టిన అభివృద్ధి పనులు, తీసుకున్న ప్రత్యేక చర్యలు, తదితర వాటిని వివరించారు.

యూనివర్సిటీ నిర్వహించనున్న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్‌ల గురించి పేర్కొన్నారు. అనంతరం ఓయూ కామర్స్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ వి.అప్పారావు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. సభ్యులు ఏకాభిప్రాయంతో ఆమోదించారు. ఓయూకు ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం నుంచి రూ.487.03 కోట్ల బ్లాక్ గ్రాంట్ మంజూరు కాగా, గతేడాది ఓపెనింగ్ బ్యాలెన్స్ రూ.32.91 కోట్లుగా ఉంది. యూనివర్సిటీ అధ్యాపకులకు యూజీసీ పే స్కేల్ బకాయిలు చెల్లించేందుకు ప్రత్యేక గ్రాంటు రూపంలో ప్రభుత్వం నుంచి రూ.55.00 కోట్లు మంజూరైంది. మిగిలిన మొత్తం వర్సిటీ భరించాల్సి ఉంటుంది.

ఇందులో రూ.35.63 కోట్లు అంతర్గత ఆదాయాల ద్వారా, ఎగ్జామినేషన్ బ్రాంచ్, యూనివర్సిటీ ఫారెన్ రిలేషన్స్ ఆఫీస్, పీజీఆర్ఆర్‌సీడీఈ, డైరెక్టరేట్ ఆఫ్ పీజీ అడ్మిషన్స్, డైరెక్టరేట్ ఆఫ్ అకాడమిక్ ఆడిట్, టీఎస్‌పీజీఈటీ కన్వీనర్ తదితర సంస్థల నుంచి నిధుల మళ్లింపు ద్వారా రూ.138.50 కోట్లు, లోన్లు, అడ్వాన్సుల వసూల ద్వారా రూ.2.70 కోట్లు సమకూర్చుకుంటామన్నారు. మొత్తం బడ్జెట్‌లో అధ్యాపకులు, ఉద్యోగుల వేతనాలకు రూ.451.28 కోట్లు కాగా, పెన్షన్లకు రూ.295.00 కోట్లు కేటాయించారు. అదే విధంగా ఆకస్మిక అవసరాలకు రూ.47.17 కోట్లు, ఉద్యోగుల లోన్లకు రూ.3.0 కోట్లు కేటాయించారు.

బడ్జెట్‌లో సింహ భాగం వేతనాలు, పెన్షన్లే..

యూనివర్సిటీ ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో సింహ భాగం ఉద్యోగుల వేతనాలు, పదవీ విరమణ చేసిన వారి పెన్షన్లకే సరిపోతోంది. ఉద్యోగుల వేతనాలకు రూ.451.28 కోట్లు అవసరముండగా, ఇది వర్సిటీ మొత్తం బడ్జెట్‌లో 56.66 శాతం కావడం గమనార్హం. అదే విధంగా పెన్షన్లకు మరో రూ.295.00 కోట్లు కేటాయించగా, ఇది 37.04 శాతంగా ఉంది. మిగిలినదాన్లో 5.92 శాతం కాంటింజెన్సీకి, 0.38 శాతం ఉద్యోగుల రుణాలకు కేటాయించారు. అయితే, వేతనాలు, పెన్షన్లకు మొత్తం బడ్జెట్‌లో 93.7 శాతం పోతోంది. 2015-16 ఆర్థిక సంవత్సరంలో ఈ శాతం 65.75గా ఉండగా, ఉద్యోగులకు వేతనాలు పెరిగిన దృష్ట్యా వర్సిటీపై మరింత భారం పడింది.

ఐటీశాఖకు బీజేపీ రూ.4600 కోట్లు కట్టాలి: కాంగ్రెస్

న్యూఢిల్లీ, మార్చి 29:ఆదాయపన్ను శాఖకు బీజేపీ సుమారు 4600 కోట్ల పెనాల్టీ కట్టాల్సి ఉందని ఇవాళ కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ఆ అమౌంట్‌ను వసూల్ చేసేందుకు బీజేపీకి ఐటీశాఖ డిమాండ్ నోటీసు ఇవ్వాలని కాంగ్రెస్ నేత అజయ్ మాకెన్ తెలిపారు. మేం పాల్పడిన ఉల్లంఘనలను సమీక్షించేందుకు ఎటువంటి అంచనాలు చేశారో, అలాగే బీజేపీ ఉల్లంఘనలను తాము కూడా స్టడీ చేసినట్లు ఆయన తెలిపారు. దాని ప్రకారమే బీజేపీ 4600 కోట్ల ఫైన్ కట్టాల్సి ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ 1700 కోట్ల జరిమానా కట్టాలని తాజాగా ఆదాయపన్ను శాఖ ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఈ వివాదం చెలరేగింది. తమకు ఇచ్చిన పన్ను పెనాల్టీ నోటీసుపై మూడు సార్లు సుప్రీంకోర్టును ఆశ్రయించామని, ఆ కేసులో తదుపరి విచారణ ఏప్రిల్ ఒకటో తేదీన ఉంటుందని మాకెన్ తెలిపారు. ఏప్రిల్ ఒకటో తేదీన సుప్రీం తన తీర్పులో ఊరట కల్పిస్తుందని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు.

బీజేపీ పన్ను ఉగ్రవాదానికి పాల్పడుతున్నట్లు మరో కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఆరోపించారు. ఐటీ నోటీసులు తమ స్పూర్తిని దెబ్బతీయలేవని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి దాడులకు తమ పార్టీ భయపడదు అని, సత్యం కోసం తాము పోరాడుతూనే ఉంటామన్నారు. ఎలక్టోరల్ బాండ్ స్కామ్‌ను వేర్వేరు రూట్లలో చేశారని, ప్రీపెయిడ్, పోస్టు పెయిడ్, పోస్టు రెయిడ్, షెల్ కంపెనీ గ్రూపుల ద్వారా ఎలక్టోరల్ బాండ్ల స్కామ్ జరిగిందన్నారు. పన్ను ఉగ్రవాదంతో కాంగ్రెస్‌ను అటాక్ చేస్తున్నారని ఆరోపించారు.

పకడ్బందీగా పోస్టల్ బ్యాలెట్

-జిల్లా ఎన్నికల అధికారి రొనాల్డ్ రాస్

హైదరాబాద్, మార్చి 29:పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ సంబంధిత అధికారులకు సూచించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్‌లో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు, ఏఆర్ఓలకు పోస్టల్ బ్యాలెట్‌పై శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల విధులు నిర్వహించే పోలింగ్, ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ అందించడం, పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ, నిబంధనలు, ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాటు, తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు.

ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించిందన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒకరు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రొనాల్డ్ రాస్ సూచించారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బందికి మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో ఫారం ? 12 అందించి, పోస్టల్ బ్యాలెట్‌పై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు వేసే విధంగా ఏర్పాట్లను చేయాలన్నారు.

ఈ జిల్లాలో పనిచేస్తూ ఇతర జిల్లాలో ఓటు ఉన్న వారికి, ఇతర జిల్లాలో పని చేస్తూ హైదరాబాదు జిల్లాలో ఓటు హక్కు ఉన్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఎన్నికల కమిషన్ స్పెషల్ క్యాజువల్ లీవ్ వెసులుబాటు కల్పించిందన్నారు. నిబంధనల మేరకు ఆయా ప్రక్రియ పూర్తి చేయాలని, ఎన్నికల విధులలో ఉన్న అధికారులు సిబ్బంది అంతా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్యపర్చాలని సూచించారు.

అనంతరం హైదరాబాద్ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి ఆయా అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సికింద్రాబాద్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ హేమంత్ బోరడే, జీహెచ్ఎంసీ ఎన్నికల అడిషనల్ కమిషనర్ అలివేలు మంగతాయారు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు, ఏఆర్ఓలు, ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఓటరు హక్కును వినియోగించుకోవాలి స్వీప్‌లో జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్

ప్రతి ఓటరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం పన్వర్ హాల్‌లో టీఎల్ఎఫ్, ఎస్ఎల్ఎఫ్ లీడర్స్, సీనియర్ సిటిజన్స్, దివ్యాంగుల అసోసియేషన్ ప్రతినిధులు, థర్డ్ జెండర్, ట్రాన్స్ జెండర్స్ ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని, ఓటు వేయడం బాధ్యతగా భావించాలని రొనాల్డ్ రాస్ తెలిపారు. ఇప్పటికే ఓటు హక్కు పొందిన ప్రతి ఒకరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

18 ఏండ్లు నిండిన వారంతా ఓటరుగా నమోదు కావాలన్నారు. నమోదు కాని వారు ఏప్రిల్ 15 వరకు నమోదు చేసుకోవచ్చన్నారు. ఓటరు జాబితాలో తమ పేరున్నది, లేనిది చూసుకోవాలన్నారు. ఆయా సంఘాల ప్రతినిధులు ఓటింగ్ శాతం పెంచడంపై కృషి చేయాలని రొనాల్డ్ రాస్ కోరారు. ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ఓటు హక్కు వినియోగించుకునేలా విస్తృ?తత ప్రచారం చేయాలని చెప్పారు. రెసిడెన్షియల్ అసోసియేషన్ వారితో సమావేశాలు నిర్వహించి ఓటింగ్ శాతం పెరిగేలా చూడాలని ఆయన పేర్కొన్నారు.

స్వయం సహాయక సంఘాలు, విద్యార్థుల ద్వారా వారి కుటుంబంలో ఓటు వేయడంపై అవగాహన కల్పించాలన్నారు. స్వీప్ నోడల్ అధికారి, ఆయా అధికారులు ఎన్నికల్లో సీనియర్ సిటిజన్స్‌కు, దివ్యాంగ ఓటర్లకు కల్పిస్తున్న సౌకర్యాలపై వివరించారు. వారికి సంబంధించి అన్ని పోలింగ్ కేంద్రాలు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉండేలా చర్యలు చేపట్టాలని, ర్యాంప్ సదుపాయం, మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలని, వీరికి సెపరేట్ క్యూలైన్/ ప్రాధాన్యత నిచ్చి ఎలాంటి ఇబ్బంది కలగకుండా నేరుగా తీసుకెళ్లి ఓటు వేయించాలని, ప్రతి లొకేషన్‌లో సరిపడినన్ని వీల్ చైర్స్ అందుబాటులో ఉంచాలని రొనాల్డ్ రాస్ తెలిపారు. 85 ఏండ్లు పై బడిన వయో వృద్ధులు, పీడబ్ల్యూడీ ఓటర్లు ఫారం-12డీ కింద దరఖాస్తు చేసుకుంటే ఇంటి నుంచి ఓటు వేసే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏసీ యూసీడీ చంద్రకాంత్ రెడ్డి, స్వీప్ నోడల్ అధికారి అరుణ కుమారి, జేసీ పీడబ్ల్యూడీ నోడల్ అధికారి వెంకట్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ సౌజన్య, ఎన్నికల వ్యయ పరిశీలకులు శరత్ చంద్ర, అసిస్టెంట్ స్వీప్ నోడల్ అధికారులు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, దివ్యాంగుల అసోసియేషన్, ట్రాన్స్ జెండర్, థర్డ్ జెండర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థుల కొరత : బీజేపీ

హైదరాబాద్, మార్చి 29: కాంగ్రెస్ పార్టీని నిధుల కొరత వెంటాడటం లేదని, ఆ పార్టీకి అభ్యర్థుల కొరత ఉందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి షెహజాద్ పూనావాలా ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఐటీ నోటీసుల జారీపై ఆ పార్టీ నేతలు గగ్గోలు పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తాను రాజ్యాంగానికి, దేశ చట్టాలకు అతీతమని భావిస్తోందని ఆరోపించారు.

పన్ను ఎగవేసి అనత్యాలు చెబుతూ బాధితులమని సానుభూతి సంపాదించవచ్చనేది కాంగ్రెస్ ఆలోచనని పూనావాలా అన్నారు. సామాన్య ప్రజలు పన్నులు కడుతుంటే కాంగ్రెస్ మాత్రం వీవీఐపీ క్యాటగిరీగా భావిస్తోందని దుయ్యబట్టారు. వారి దోపిడీ పట్టుబడగానే పన్ను చెల్లించేందుకు వెనుకాడుతున్నారని అన్నారు. 2021లో నోటీసులు వచ్చినా దాన్ని సవాల్ చేయడంలో కాంగ్రెస్ జాప్యం చేసిందని, ఆపై సవాల్ చేసిన తర్వాత వారికి ఉపశమనం లభించలేదని తెలిపారు. ప్రధాని మోదీ, బీజేపీని గుడ్డిగా వ్యతిరేకించే కాంగ్రెస్ నేతలు ఇప్పుడు దేశ వ్యవస్థలపైనా దాడికి తెగబడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది కాంగ్రెస్ అసహనాన్ని వెల్లడిస్తోందని అన్నారు. కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహు నివాసంలో రూ. 350 కోట్లు పట్టుబడ్డాయని, వారి ఎంపీల వద్ద చాలా డబ్బు ఉందని, ఇది నిధుల సమస్య కాదని ఆ పార్టీకి అభ్యర్థుల కొరత ఉందని ఆయన వ్యాఖ్యానించారు.

ఎన్నికలకు ముందే సెల్వంకు షాక్! మాజీ సీఎంకు కొత్త కష్టాలు

న్యూఢిల్లీ, మార్చి 29:తమిళనాడు రామనాథపురంలో ఐదుగురు ఓ పన్నీర్‌సెల్వంల నామినేషన్లు ఆమోదించారు. అన్నాడీఎంకే నుంచి బహిష్కృతుడైన మాజీ సీఎం ఓ.పన్నీర్‌సెల్వం అన్నాడీఎంకే కార్యకర్తల హక్కుల పునరుద్ధరణ కమిటీ పేరుతో పనిచేస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆయన రామనాథపురం నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచారు. సాధారణంగా ఏదైనా నియోజకవర్గంలో ముఖ్య నేతలు పోటీచేస్తే వారి పేరుతో పలువురు బరిలో నిలవడం మామూలే. ఒకే ఇంటిపేరు మొదటి అక్షరంతో ఉండటం అరుదు. రామనాథపురంలో ఓ.పన్నీర్‌సెల్వం పేరిట నలుగురు బరిలోకి దిగడం ఓపీఎన్ వర్గాన్ని గ్రాంతికి గురిచేసింది.

మదురై జిల్లా ఉక్కిలార్పట్టికి చెందిన ఒచ్చప్పన్ కుమారుడు పన్నీర్‌సెల్వం, రామనాథపురం జిల్లా కాట్టూర్‌కి చెందిన ఒయ్యారం తనయుడు పన్నీర్‌సెల్వం, మదురై తిరుమంగళానికి చెందిన ఒచ్చాందేవర్ కొడుకు పన్నీర్‌సెల్వం, మదురై సోలై అళగుపురానికి చెందిన ఒయ్యాందేవర్ కుమారుడు పన్నీర్‌సెల్వం స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. గురువారం నామినేషన్ల పరిశీలనలో అందరి నామపత్రాలు ఆమోదించినట్లు ప్రకటించారు. అక్షరక్రమంలో ఐదుగురు ఓ.పన్నీర్‌సెల్వం పేర్లు పక్కపక్కనే వస్తాయని, తమ ఓట్లు చీలిపోయే ప్రమాదం ఉందని ఓపీఎన్ మద్దతుదారులు ఆందోళన చెందుతున్నారు.

కాంగ్రెస్ పార్టీనే మాకు వెన్నుపోటు పొడిచింది.. చివరి వరకు కేసీఆర్‌తోనే ఉంటాం : పటోళ్ల కార్తీక్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 29: తాము బీఆర్ఎస్ పార్టీ వీడుతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని, చివరి శ్వాస వరకు కేసీఆర్‌తోనే తమ ప్రయాణం కొనసాగుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కుమారుడు పటోళ్ల కార్తీక్ రెడ్డి తేల్చిచెప్పారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన చేవెళ్ల పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కార్తీక్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

రంగారెడ్డి జిల్లా ప్రజల రుణం తీర్చుకోలేనిది. నాన్న పటోళ్ల ఇంద్రారెడ్డికి ఐదు సార్లు, అమ్మ సబితమ్మకు ఐదు సార్లు అవకాశం ఇచ్చారు. 1983 నుంచి ఇప్పటి వరకు పదిసార్లు జిల్లా ప్రజల ఆశీస్సులు పొందాం. మా ప్రస్థానం వేరు.. ఇప్పుడు పార్టీలు మారుతున్న వారి ప్రస్థానం వేరు. వారికి మాకు చాలా తేడా ఉందని కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు.

ఇంద్రారెడ్డికి ఎన్టీ రామారావు భిక్ష పెట్టారు. 1994లో ఆగస్టు కుంభకోణం తర్వాత ఎన్టీ రామారావుతో ఉన్న ఇద్దరు ఎమ్మెల్యేల్లో ఇంద్రారెడ్డి ఒకరు. ఎన్టీ రామారావు చనిపోయిన తర్వాత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆహ్వానంతో కాంగ్రెస్ పార్టీలో చేరాం. రాజశేఖర్ రెడ్డి ఉన్నంత వరకు ఇబ్రహీంపట్నం నుంచి తాండూరు వరకు కాంగ్రెస్ పార్టీకి ఏ కష్టం, నష్టం వచ్చినా మా అమ్మ కాలు అరిగేలా తిరిగింది. పార్టీ కోసం కష్టపడింది. నమ్మకంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ అమ్మ మీద ఐదు సీబీఐ కేసులు పెట్టింది. వేరే వారికి రెండు మూడు టికెట్లు ఇచ్చి, మాకు ఒక టికెట్ ఇచ్చి అవమానపరిచేలా ప్రవర్తించారు. చివరకు కాంగ్రెస్ పార్టీ మమ్మల్ని ఖతం చేయాలని ప్లాన్ చేసింది. కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని చెప్పి కేసీఆర్, కేటీఆర్ టీఆర్ఎస్‌లోకి ఆహ్వానించి, అవకాశాలు ఇచ్చారు. కాంగ్రెస్‌కు మేం వెన్నుపోటు పొడవలేదు. పార్టీనే మాకు వెన్నుపోటు పొడించింది. ఇప్పుడు పార్టీలు మారేవారితో మమ్మల్ని పోల్చకండి. ఏ విధంగానైతే ఎన్టీఆర్, వైఎస్సార్‌తో ఎలా ఉన్నామో కేసీఆర్ వద్ద కూడా చివరి శ్వాస ఉంటాం అని కార్తీక్ రెడ్డి తేల్చిచెప్పారు.

ఏపీలో మంత్రులు, ఎమ్మెల్యేల అవినీతిపై లక్షలాధి ఫిర్యాదులు : నాదెండ్ల మనోహర్

అమరావతి, మార్చి 29: వైసీపీ జగన్ పాలనలో మంత్రులు, ఎమ్మెల్యేల అవినీతి పై లక్షలాధి ఫిర్యాదులు వస్తే వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

ఐదేళ్ల పాలనలో ఏసీబీకి 8.03 లక్షల ఫిర్యాదులు వచ్చాయని, మంత్రులు, వారి ఫేషిలపై 2.06 లక్షలు, ఎమ్మెల్యేల అవినీతిపై 4.39 లక్షల ఫిర్యాదులు వస్తే ఏసీబీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. పాలన పారదర్శకంగా జరుగుతుందని, అవినీతి లేకుండా వధకాలు అందుతున్నాయని వైఎస్ జగన్ సొంతగా సర్టిఫికేట్ ఇచ్చుకుంటున్నారని ఎద్దేవా చేశారు. సీఎం పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. అన్ని శాఖల్లోనూ అవినీతి పెరిగిపోయిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో రూ.2,500 కోట్లు ఖర్చుతో గేదెలు కొనుగోలు చేశామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని ఏ గ్రామంలోనూ గేదెలు వంచిన దాఖలాలు లేవని మండిపడ్డారు.

ఈనెల 30 నుంచి పవన్‌కల్యాణ్ నియోజకవర్గ ప్రచారాలు

జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఈనెల 30 నుంచి 10 నియోజకవర్గాల్లో ప్రచార కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఆయన వెల్లడించారు. 30 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పిఠాపురం నియోజకవర్గంలో, 3న తెనాలి, 4న నెల్లిమర్ల, 5

ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, మార్చి 29:వచ్చే లోక సభ ఎన్నికల్లో తమ పార్టీ అధికారం లోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగాల్లో 50 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రకటించారు. 'నారీ న్యాయ్'లో భాగంగా మహిళలకు ఐదు హామీలను నేడు ప్రకటించారు.

శక్తివంతమైన మహిళలు భారతదేశ భవితవ్యాన్ని మారుస్తారని ఉద్ఘాటించారు. ముగ్గురిలో ఒక మహిళ మాత్రమే ఉద్యోగం చేస్తున్నారని, పది ప్రభుత్వ ఉద్యోగాల్లో ఒక్క మహిళ మాత్రమే ఎందుకు పనిచేస్తున్నారని ప్రశ్నించారు. భారతదేశంలో మహిళా జనాభా 50 శాతం ఉందని, సెకండరీ, ఉన్నత విద్యలో మహిళల వాటా 50 శాతం గా ఉందని, వ్యవస్థలో వారి భాగస్వామ్యం ఎందుకు తక్కువగా ఉందని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భం గా.. కాంగ్రెస్ అధికారం లోకి వస్తే మహిళలకు 50 శాతం రిజర్వేషన్‌తో పాటు మొత్తం ఐదు హామీలను ప్రకటించారు.

'నారీ న్యాయ్' - మహిళలకు ఐదు హామీలు..

-భారతదేశంలోని ప్రతి పేద కుటుంబానికి చెందిన మహిళకు ఏడాదికి లక్ష రూపాయలు ప్రత్యక్ష నగదు బదిలీ చేస్తామని కాంగ్రెస్ వాగ్దానం చేసింది.

-పార్టీ అధికారంలోకి వస్తే.. కేంద్ర ప్రభుత్వ పదవులకు వచ్చే కొత్త రిక్రూట్మెంట్లలో 50 శాతం మహిళలకు రిజర్వ్ చేస్తామని ప్రకటించారు.

-ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులకు నెలవారీ వేతనాన్ని కేంద్ర ప్రభుత్వ సహకారంతో రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చింది.

-మహిళలకు చట్టంపై అవగాహన కల్పించేందుకు, హక్కుల అమలులో సహాయం అందించేందుకు ప్రతి గ్రామ పంచాయితీలోనూ అధికార మైత్రిని నియమిస్తామని హామీ ఇచ్చింది.

-'సావిత్రిభాయి పూలే హాస్టల్'ను ఏర్పాటు చేస్తామని, దీని కింద దేశం లోని వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్ల సంఖ్యను కేంద్ర ప్రభుత్వ రెట్టింపు చేస్తుందని, ప్రతిజిల్లాలో కనీసం ఒక హాస్టల్ ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు.

మరో 30 ఏళ్లు జగనే సిఎం.. ముద్రగడ

అమరావతి, మార్చి 29: పిఠాపురం నుంచి పవన్ కల్యాణ్ ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు వైసిపి నేత ముద్రగడ . ఎన్నికలంటే సినిమాలు కాదని ఆవేశంగా ప్రసంగాలు చేసినంత మాత్రాన ఓట్లు పడవని అన్నారు. రాజకీయాల్లో పవన్ కంటే చిరంజీవే బెటర్ అని చెప్పారు. పవన్ జైలుకెళ్లి చంద్రబాబును కలిసిన తర్వాతే ఆయన గ్రాఫ్ పెరిగిందని తాను చెప్పానని? దీంతో చంద్రబాబు తనపై కోపం పెంచుకున్నారని అన్నారు. పవన్ తన ఇంటికి రావాలన్నా చంద్రబాబు అనుమతి కావాలని చెప్పారు.

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, ఏపీకి ప్రత్యేకహోదా తదితర అంశాలపై బీజేపీలో చేరేందుకు తాను సిద్ధమని ఆ పార్టీ నేతలకు తాను చెప్పానని.. అయితే వారి నుంచి ఎలాంటి స్పష్టత రాకపోవడంతో తాను వైసీపీలో చేరానని తెలిపారు. జగన్ ఆలోచనలు బాగుండబట్టే తాను వైసీపీలో చేరానని చెప్పారు. బలమైన అభ్యర్థులకే జగన్ టికెట్లు ఇచ్చారని తెలిపారు.

ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టలేడు.. పట్నం మహేందర్ రెడ్డిపై కేటీఆర్ ధ్వజం

హైదరాబాద్, మార్చి 29: కష్టకాలంలో బీఆర్ఎస్ పార్టీని వీడిన పట్నం మహేందర్ రెడ్డిపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టలేడు అంటూ పట్నం మహేందర్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. చేవెళ్ల పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ప్రచారంలో పాల్గొన్నాను. 4 స్థానాల్లో గెలిచాం. కుల్కచర్లలో మీటింగ్ చూసిన తర్వాత పరిగి ఎమ్మెల్యే భారీ మెజార్టీతో గెలుస్తారని అనుకున్నాను. అంత జోష్, ఉత్సాహం ఉండే. స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యాం. వికారాబాద్‌లో కూడా తండోపతండాలుగా వచ్చారు. కానీ ఏం జరిగిందో తెలియదు కానీ స్వల్ప తేడాతో ఓడిపోయాం. తాండూరులో గెలుపు ఏకపక్షంగా ఉంటుందనుకున్నా. ఎందుకంటే మహేందర్ రెడ్డిని బిజీగా పెట్టాం. పోటీ లేదు. ఎదురు లేదనుకున్నాం.. ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టలేడు అని పెద్దలు చెబుతారు. మంత్రిని చేశాం.. ఇక లొల్లి పెట్టడు అనుకున్నాం. మెతుకు ఆనంద్, పైలట్ రోహిత్ రెడ్డికి సహకరిస్తడు అనుకున్నాం. కానీ పట్నం మహేందర్ రెడ్డి, ఆయన భార్య సునీత ఆ రెండు నియోజకవర్గాల్లో అడ్డా పెట్టి, పార్టీలోనే ఉండుకుంటూ వెన్నుపోటు పొడిచి మన నాయకులను ఓడగొట్టారు. మెతుకు ఆనంద్, రోహిత్ రెడ్డి ఓటమికి మన వాళ్లే కారణం అనేది అక్షర సత్యం. మోసం పోయాం అని కేటీఆర్ తెలిపారు.

రక్త నిధి కేంద్రాల తరహాలో.. ఇప్పుడు చర్మనిది కేంద్రాలు..

సిద్దిపేట మార్చ్ 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఐ బ్యాంకులో వచ్చాయి. రక్త నిధి కేంద్రాలు వచ్చాయి. ఇప్పుడు చర్మనిది కేంద్రాలు వచ్చేస్తున్నాయి. శరీరము 70 శాతానికి పైగా కాలిన వారికి చర్మ బ్యాంకుల నుంచి చర్మాన్ని తీసుకొచ్చి ట్రాన్స్ ప్లాంటేషన్ చేస్తున్నారు. హైదరాబాదులోని ప్రముఖ ఆసుపత్రిలో ఇటువంటి సర్జరీలు నెలకు సుమారు 10 వరకు జరుగుతున్నాయి. వివిధ అధ్యయనాల ప్రకారం ప్రమాదాలలో కాలిన గాయాల బారిన పడుతున్న వారిలో 80 శాతం మహిళలు, చిన్నారులే ఉంటున్నారు. 75 శాతానికి పైగా శరీరం కాలిన వారు బతకడం కష్టమని వైద్యులు చెబుతుంటారు. అయితే, సాంకేతిక పరిజ్ఞానం పెరిగింది. ఆధునిక చికిత్స పద్ధతులు అందుబాటులోనికి వచ్చాయి. ఈ దశలో బాధితుల ప్రాణాలు కాపాడటంలో చర్మ బ్యాంకులు కీలకంగా మారాయి. ఇతర దేశాలతో పోలిస్తే మన దేశంలో చర్మ బ్యాంకులు చాలా తక్కువ. ముంబాయి, పూణే, చెన్నై, హైదరాబాదులో మాత్రమే ఉన్నాయి. వీడి సంఖ్య పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటిదాకా మనదేశంలో 2010 నుంచి 2023 వరకు సుమారు రెండువేల మంది చర్మదానం చేశారు. చనిపోయిన తర్వాత చర్మదానం చేయవచ్చన సంగతి చాలామందికి తెలియకపోవడమే ఈ సంఖ్య తక్కువగా ఉండటానికి కారణమని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి తెలిపారు.

ఆరు గంటల లోపు సేకరించాలి:

ఒక మనిషి మరణించాక ఆరు గంటల లోపు చర్మాని సేకరించాలి. మృతుల వయసు కనీసం 18 ఏళ్లు ఉండాలి. 100 సంవత్సరాల వయసు వారి చర్మం సైతం పనికొస్తుంది. చర్మాని సేకరించేందుకు 30 నుంచి 40 నిమిషాలు పడుతుంది. వైద్యుడు పర్యవేక్షణలో నలుగురు వైద్య సిబ్బంది బృందము డర్మాటోము అనే యంత్రం ద్వారా చర్మాని సేకరిస్తారు అని సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు

ఎవరి చర్మం పనికిరాదు:

చర్మదానానికి అంగీకరించటప్పుడు లేదా మరణించిన వ్యక్తి నుంచి చర్మాని సేకరించేటప్పుడు ఎయిడ్స్, హెపటైటిస్ పరీక్షలు చేస్తారు. హెచ్ఐవి, హెపటైటిస్ బి.సి. సుఖరోగాలు, చర్మ క్యాన్సర్ ఉండే వారి చర్మం పనికిరాదు. షుగర్, బీపీ ఉన్నవాళ్లు కూడా చర్మదానం చేయవచ్చు అని డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

ఎక్కడ నుంచి తీస్తారు:

కాళ్లు, తొడలు, వెనుక భాగం నుంచి చర్మాని తీస్తారు. చర్మం లో మొత్తం ఎనిమిది పొరలు ఉంటాయి. వాటిలో ఒకటో వంతు పొరను మాత్రమే తీస్తారు. మిగిలిన ఏడుపొరుల జోలికి వెళ్లరు. సేకరించినప్పుడు ఎక్కడా రక్తం కనిపించదు. శరీరము రూపం మారదు. చర్మం సేకరించాక ఆ భాగాలన్నింటికీ బ్యాండేజ్ లు వేసి కుటుంబీకులకు అప్పగిస్తారని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి తెలిపారు.

ఎవరికైనా వేయవచ్చా:

ఇతర అవయవాల మార్పిడిలో రక్తం గ్రూపులు కలవాలి. కానీ చర్మం మార్పిడిలో అవసరం లేదు. వయస్సు రంగుతో కూడా సంబంధం ఉండదు. ఎవరి చర్మాన్ని ఎవరికైనా వేయవచ్చు అని సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

ఎలా భద్రపరుస్తారు:

సేకరించిన చర్మాని రసాయనిక ద్రావణాలలో శుభ్రపరిచి 6 నుంచి 8 సెంటీమీటర్లు ఉండేలా ముక్కలుగా కత్తిరిస్తారు. గ్లేసే రాల్ స్టెరయిల్ వయాల్స్ లో 4 నుంచి 8 డిగ్రీల సెల్సియస్ వద్ద భద్రపరుస్తారు. దీని యొక్క కాలపరిమితి ఐదేళ్లపాటు ఉంటుందని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో:

మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలలో మరియు డ్వాక్రా గ్రూపులో, సెల్ఫ్ హెల్ప్ గ్రూపు యందు, గ్రామాలలోని రచ్చబండ యందు చర్మదానముపై ప్రజలలో అవగాహన కల్పిస్తూ, ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ప్రజల చేత ప్రతిజ్ఞలను చేయించడం జరుగుతుంది అని మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ సాయి చౌదరి తెలిపారు.

చర్మదానం ఎలా చేయవచ్చు అంటే:

ఎవరైనా ఒక వ్యక్తి మరణిస్తే... మృతుని బంధువులు వెంటనే బర్న్ హెల్ప్ లైన్ లేదా నేషనల్ బర్న్ సెంటర్ కు సమాచారం అందించాలి. వారు మరణానికి కారణాలు తెలుసుకుంటారు. ప్రత్యేక వాహనంలో వైద్య బృందం వస్తుంది. మరణ ధ్రువపత్రము, మృతిని కుటుంబీకుల నుంచి అంగీకారం తీసుకొని చర్మం సేకరిస్తారు. ఎటువంటి ఖర్చు ఉండదని తెలిపారు.

స్కిన్ ట్రాన్స్ ప్లాంటేషన్ తో ఉపయోగం:

ఇన్ఫెక్షన్లు అదుపులో ఉంటాయి. నొప్పులు చాలా తక్కువగా ఉంటాయి. త్వరగా నయం అవుతుంది. యాంటిబయాటిక్స్ అవసరం బాగా తగ్గుతుందని లిల్లీ మేరి తెలిపారు.

మన రాష్ట్రంలో స్కిన్ బ్యాంకులు ఎక్కడ ఉన్నాయి:

హైదరాబాదులోని ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలోని మొదటి చర్మ బ్యాంకు వైద్యులు బ్రెయిన్ డెత్ ద్వారా దాత నుంచి తొలిసారిగా చర్మాన్ని వెలికితీసే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఉస్మానియా జనరల్ ఆస్పత్రి అధికారులు బ్రెయిన్ డెడ్ రోగి బంధువులను సంప్రదించి కౌన్సిలింగ్ తర్వాత బ్రెయిన్ డెడ్ రోగి చర్మాన్ని దానం చేయడానికి అంగీకరించారు. భారతదేశంలో స్కిన్ బ్యాంకులు మహారాష్ట్రలో 16, చెన్నైలో నాలుగు, కర్ణాటకలో మూడు, మధ్యప్రదేశ్లో ఒకటి, ఒరిస్సాలో ఒకటి, ఢిల్లీలో ఒకటి, హైదరాబాదులో ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో ఒకటి ప్రస్తుతానికి ఉన్నాయి.

తెలంగాణ రాష్ట్రంలోని కార్పొరేట్ ఆసుపత్రిలు స్కిన్ బ్యాంకులను పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నాయని లిల్లీ మేరి తెలిపారు.

కడియం నమ్మక ద్రోహి.. ఎంతో మందిని బలిపశువులను చేశాడు: దాస్యం వినయ్ భాస్కర్

వరంగల్, మార్చి 29: కడియం శ్రీహరి కోసం బీఆర్ఎస్ చాలా మంది నాయకులను కోల్పోయిందని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ విమర్శించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్యను కాదని కడియానికి స్టేషన్ ఘన్‌పూర్ టికెట్‌ను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇచ్చారని చెప్పారు. పార్టీ నేతలతో కలిసి ఆయన వరంగల్‌లో మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పార్టీ మారాలన్నారు. కడియం శ్రీహరికి ప్రజాబలం ఉంటే రాజీనామా చేసి గెలవాలని డిమాండ్ చేశారు. ఆయన ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. కడియం ఏ పార్టీలో ఉన్నా కార్యకర్తలను అణచివేశారని ఆరోపించారు. ఆయన ఎంతో మందిని బలిపశువులను చేశారని విమర్శించారు. కడియం కావ్య తీరు బాధ కలిగించిందని చెప్పారు. శ్రీహరి నమ్మక ద్రోహి అని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కై కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.

వరంగల్‌లో జరుగుతున్ పరిణామాలకు కడియం బాధులని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. జిల్లా రాజకీయాలను కడియం భ్రష్టుపట్టించాని ఫైర్ అయ్యారు. గులాబీ కోటలో చీడపురుగులా కడియం చేరారని విమర్శించారు. ఆయనకు సిగ్గు, శరం ఉంటే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

కాగా, కడియం శ్రీహరి తన కుమార్తెతో కలిసి పార్టీ మారుతున్నారని తెలియడంతో.. బీఆర్ఎస్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శ్రీహరి ఫొటోలను తొలగించారు. ఫెక్సీలపై ఉన్న ఆయన ఫొటోలపై పార్టీ స్టిక్కర్లను అం-1టించారు. కడియం డౌన్‌డౌన్ అం టూ పెద్దపెట్టున నినాదాలు చేశారు.

ఐటీశాఖకు బీజేపీ రూ.4600 కోట్లు కట్టాలి: కాంగ్రెస్

న్యూఢిల్లీ, మార్చి 29: ఆదాయపన్ను శాఖకు బీజేపీ సుమారు 4600 కోట్ల పెనాల్టీ కట్టాల్సి ఉందని ఇవాళ కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ఆ అమౌంట్‌ను వసూల్ చేసేందుకు బీజేపీకి ఐటీశాఖ డిమాండ్ నోటీసు ఇవ్వాలని కాంగ్రెస్ నేత అజయ్ మాకెన్ తెలిపారు. మేం పాల్పడిన ఉల్లంఘనలను సమీక్షించేందుకు ఎటువంటి అంచనాలు చేశారో, అలాగే బీజేపీ ఉల్లంఘనలను తాము కూడా స్టడీ చేసినట్లు ఆయన తెలిపారు. దాని ప్రకారమే బీజేపీ 4600 కోట్ల ఫైన్ కట్టాల్సి ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ 1700 కోట్ల జరిమానా కట్టాలని తాజాగా ఆదాయపన్ను శాఖ ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఈ వివాదం చెలరేగింది. తమకు ఇచ్చిన పన్ను పెనాల్టీ నోటీసుపై మూడు సార్లు సుప్రీంకోర్టును ఆశ్రయించామని, ఆ కేసులో తదుపరి విచారణ ఏప్రిల్ ఒకటో తేదీన ఉంటుందని మాకెన్ తెలిపారు. ఏప్రిల్ ఒకటో తేదీన సుప్రీం తన తీర్పులో ఊరట కల్పిస్తుందని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు.

బీజేపీ పన్ను ఉగ్రవాదానికి పాల్పడుతున్నట్లు మరో కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఆరోపించారు. ఐటీ నోటీసులు తమ స్వార్థిని దెబ్బతీయలేవని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి దాడులకు తమ పార్టీ భయపడదు అని, సత్యం కోసం తాము పోరాడుతూనే ఉంటామన్నారు. ఎలక్టోరల్ బాండ్ స్కామ్‌ను వేర్వేరు రూట్లలో చేశారని, ప్రీపెయిడ్, పోస్టు పెయిడ్, పోస్టు రెయిడ్, షెల్ కంపెనీ గ్రూపుల ద్వారా ఎలక్టోరల్ బాండ్ల స్కామ్ జరిగిందన్నారు. పన్ను ఉగ్రవాదంతో కాంగ్రెస్‌ను అటాక్ చేస్తున్నారని ఆరోపించారు.

జర్నలిస్టుల సమస్యలు, టీడబ్ల్యుజేఎఫ్ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తా.

- టీడబ్ల్యుజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య

మహబూబాబాద్:వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి.. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం సంఘం జిల్లా అధ్యక్షుడు మట్టూరి నాగేశ్వరావు అధ్యక్షతన నిర్వహించిన టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా ద్వితీయ మహాసభలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు పులి పలుపుల ఆనందం, బండి విజయ్, కోశాధికారి ఆర్ వెంకటేష్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ ల సమక్షంలో మహబూబాబాద్ జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా జిల్లాలోని పలువురు వర్కింగ్ జర్నలిస్టుల సమక్షంలో కొమ్మనబోయిన యాక య్యకు నియామక పత్రాన్ని అందజేసి నట్లు యాకయ్య శుక్రవారం స్థానిక తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో యాకయ్య తెలిపారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాలవల్ల 2021లో జరగాల్సిన మహాసభ లేటుగా జరగడం వల్ల జిల్లాలో సంఘం కాస్త వెనుకబడి ఉండడం మాట నిజం రానున్న రోజుల్లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ బలోపేతానికి అహర్నిశలు కృషి చేయడమే కాకుండా వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతానని హామీ ఇచ్చారు. నన్ను సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, రాష్ట్ర కేంద్రం నుంచి వచ్చిన రాష్ట్ర ఉపాధ్యక్షులు కోశాధికారి కార్యదర్శి లకు, జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతూ.. వర్కింగ్ జర్నలిస్టులకు వృత్తిపరంగా ఎలాంటి సమస్య ఎదురైనా నాకు తెలియజేస్తే ముందుండి సమస్య పరిష్కారానికి నా శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.

అవార్డు గెలుచుకున్న బ్రోకరేజీ సంస్థ విటి మార్కెట్స్ ది విటి మార్కెట్స్

హైదరాబాద్, మార్చి 29: సౌత్ ఆసియాలో ఫైనాన్షియల్ మార్కెట్ లో ప్రస్తుతం గొప్ప వృద్ధి ఉన్నందున, డైనమిక్స్ మారుతున్నందున మరియు ఆర్థిక వ్యవస్థ పెరుగుతున్న కారణంగా, ఇక్కడ ఉండేవారిలో ట్రేడింగ్ ఎంచుకునే ప్రజలు కూడా పెరుగుతున్నారు. ఈ విషయం చాలా మంది బ్రోకర్ల ఆసక్తిని ఆకర్షించింది, కానీ ట్రేడింగ్ చేద్దామనుకునే వారికి స్నేహపూర్వక ట్రేడింగ్ ప్లాట్ఫామ్ మరియు మొబైల్ అప్లికేషన్తో పాటు వారి ప్రయాణంలో ట్రేడింగ్ లో స్మార్ట్ నిర్ణయాలు తీసుకోవడానికి ట్రేడింగ్ సాధనాలు మరియు ఆలోచనలను అందించగల నమ్మదగిన బ్రోకరేజ్ సంస్థను కనుగొనడం చాలా ముఖ్యం. గ్లోబల్, మల్టీ అసెట్ బ్రోకరేజీ సంస్థ అయిన విటి మార్కెట్స్ ఇటీవల తన వినియోగదారుని స్నేహపూర్వక ప్లాట్ఫామ్ మరియు మొబైల్ అప్లికేషన్ ని సౌత్ ఆసియా మార్కెట్లో ప్రవేశపెట్టింది, ఇది కొత్తవారికి ట్రేడింగ్ సులభం చేసేలా ఉంది మరియు అనుభవం ఉన్నవారికి మరింత సహాయపడుతుంది. ట్రేడర్లందరి అవసరాలను తీర్చడానికి నమ్మకమైన మరియు సులభంగా ఉపయోగించగల ప్లాట్ఫామ్ ఏర్పాటు చేసి, రియల్ టైమ్ మార్కెట్ డేటా, చార్టింగ్ టూల్స్ మరియు సమాచారం అందించడం, తద్వారా ట్రేడర్లు తక్షణమే స్మార్ట్ నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడటమే కంపెనీ లక్ష్యం. విటి మార్కెట్స్ తన వినియోగదారులకు వెయ్యికి పైగా ఆర్థిక సాధనాలను అందుబాటులో ఉంచింది, ఇది కమోడిటీలు, బంగారం మరియు ఈటిఎఫ్ లతో సహా దాదాపు ప్రతి అసెట్ తరగతిని ట్రేడ్ చేయడానికి వీలు కల్పిస్తుంది. కంపెనీ తన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడానికి ట్రేడింగ్ వ్యూతో ఒప్పందం కుదుర్చుకుంది, కీలకమైన ట్రేడింగ్ నిర్ణయాలు తీసుకునేటప్పుడు ట్రేడర్లకు ఉత్తమ సమాచార వనరులు అందుబాటులో ఉండేలా చూస్తుంది. సమగ్ర మార్కెట్ పరిశోధన సమాచారం, అధునాతన ఫైనాన్షియల్ విజువలైజేషన్ టూల్స్, మల్టిపుల్ చార్ట్ రకాలు మరియు లైవ్ మార్కెట్ అప్డేట్లతో సహా ట్రేడర్ల కోసం అనేక నిపుణుల సాధనాలను అందించి వారి వినియోగదారులు మెరుగైన నిర్ణయం తీసుకోవడం కోసం ప్లాన్ చేయడంలో సహాయపడుతుంది, తద్వారా ట్రేడింగ్ ప్రక్రియ మరింత సులభం అవుతుంది. విటి మార్కెట్స్ తన ట్రేడర్లకు ఎంచుకోవడానికి వివిధ రకాల ప్లాట్ఫామ్ లను అందిస్తుంది, వీటిలో ప్రసిద్ధ మెటాట్రేడర్ 4 మరియు 5 ప్లాట్ఫామ్లు, అలాగే వెబ్ట్రేడర్, వెబ్ట్రేడర్ + మరియు విటి మార్కెట్స్ యాప్ ఉన్నాయి. సౌత్ ఆసియా మార్కెట్లోకి వీటీ మార్కెట్స్ ప్రవేశించడంపై కంపెనీ హెడ్ ఆఫ్ అఫిలియేట్స్ లుడోవిక్ మోంక్లా మాట్లాడుతూ "కొత్తగా ప్రారంభించిన వారికి-స్నేహపూర్వకంగా ఉంటూ, అనుభవం ఉన్న వినియోగదారులకు కూడా అనుకూలంగా ఉంటూ మరియు ఉపయోగపడే సమాచారం అందించే దృష్టితో, విటి మార్కెట్స్ సౌత్ ఆసియాలోని ఔత్సాహిక ట్రేడర్లకు అత్యంత విలువైన సేవలను అందించబోతుంది"ఇటీవల, విటి మార్కెట్స్ మసెరాటి ఎంఎస్ జి రేసింగ్ తో బహుళ సంవత్సరాల భాగస్వామ్యాన్ని ప్రకటించింది, ఇది ప్రస్తుతం కొనసాగుతున్న ఎఫ్ ఐఎ ఫార్ములా ఇ ప్రపంచ ఛాంపియన్ షిప్ యొక్క సీజన్ 10 తో ప్రారంభమవుతుంది. మల్టీ అసెట్ బ్రోకరేజీ రంగంలో ఈ తరహా ప్రారంభ సహకారాల్లో ఇది ఒకటి మరియు క్రీడా భాగస్వామ్యంలోకి విటి మార్కెట్స్ యొక్క మొదటి వెంచర్. అత్యుత్తమ సేవలను అందించడంపై నిరంతరం దృష్టి సారించిన విటి మార్కెట్స్ ఇటీవల ఇండిపెండెంట్ ఎక్స్ టర్నల్ డిస్ప్యూట్ రిసోల్యూషన్ (ఈడిఆర్) ఫోరమ్ అయిన ఫైనాన్షియల్ కమిషన్ యొక్క ఆమోదించిన బ్రోకర్ సభ్యత్వం పొందింది, తద్వారా కమిషన్ యొక్క పరిహార నిధి ద్వారా రక్షణతో సహా మెరుగైన సేవ అందించడంలో నిబద్ధతను చూపుతుంది.

2024 ఆర్థిక సంవత్సరానికి ఆదాయాలు మెరుగుపడుతాయని ఆశిస్తున్న లానెక్సెస్

హైదరాబాద్, మార్చి 29: జర్మన్ రసాయన పరిశ్రమకు 2023 బహుళ సంక్షో భాల సంవత్సరం: అనేక కస్టమర్ పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలలో బలహీనమైన డిమాండ్, కస్టమర్ల జాబితా తగ్గింపు, జర్మనీలో అధిక శక్తి ధరలు భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలతో కలిపి. స్పెషాలిటీ కెమికల్స్ కంపెనీ లానెక్సెస్ కూడా 2023 ఆర్థిక సంవత్సరాన్ని ఇదే విధంగా వర్గీకరించింది. అయితే ప్రస్తుత సంవత్సరంలో, గ్రూప్ ఆదాయాల్లో ఒక మోస్తరు పెరుగుదలను అంచనా వేస్తోంది. 2023 ఆర్థిక సంవత్సరంలో గ్రూప్ అమ్మకాలు యూరో 6.714 బిలియన్లకు చేరుకున్నాయి. ఇది మునుపటి సంవత్సరం యూరో 8.088 బిలియన్ల నుండి 17.0 శాతం తగ్గింది. ఈబీఐటీడీఏ ప్రీ ఎక్సప్షనల్‌లు 44.9 శాతం తగ్గి యూరో 512 మిలియన్ లకు చేరుకున్నాయి, గత సంవత్సరం యూరో 930 మిలియన్లతో పోలిస్తే. ఈబీఐటీడీఏ మార్జిన్ ప్రీ ఎక్సప్షనల్స్ గత సంవత్సరం 11.5 శాతం నుండి 7.6 శాతానికి చేరుకుంది. బలహీనమైన డిమాండ్ విక్రయ పరిమాణాలలో తగ్గుదల, అలాగే అధిక నిష్క్రియ ఖర్చులు ప్రధానంగా స్పెషాలిటీ అడిటివ్‌లు అడ్వాన్స్‌డ్ ఇంట ర్మీడియట్స్ విభాగాలలో గణనీయమైన ఆదాయాల క్షీణతకు దారితీశాయి. "జర్మన్ కెమిస్ట్రీ పరిశ్రమ లానెక్సెస్ లో మేం ఇంతకు ముందు ఇలాంటి సంక్షోభాలను ఎన్నడూ చూడలేదు. కానీ ఈ దశను వీలైనంతగా దాటేందుకు, సమ యం మళ్లీ మెరుగుపడినప్పుడు సాధ్యమైనంత ఉత్తమమైన స్థితిలో ఉండటానికి మేం చేయగలిగినదంతా చేస్తున్నాం. మా "ఫార్వర్డ్!"తో కార్యాచరణ ప్రణా ళిక ద్వారా ప్రారంభ దశలో సరైన చర్యలు తీసుకున్నాం" అని లానెక్సెస్ సీఈఓ మాథియాస్ జాచెర్ట్ చెప్పారు. యూరో 443 మిలియన్ల వద్ద, 2023లో నికర ఆదాయం మునుపటి సంవత్సరం యూరో 250 మిలియన్ల కంటే గణనీయంగా ఎక్కువగా ఉంది. ఎన్వాలియర్ ఏర్పా టుకు సంబంధించిన లావాదేవీ ఫలితంగా అడ్వెంట్ ఇంటర్నేషనల్ నుండి లానెక్సెస్ పొందిన ఆదాయం దీనికి ప్రత్యేకించి కారణం. మైనస్ యూరో 843 మిలియన్ వద్ద, నిరంతర కార్యకలాపాల ద్వారా వచ్చే నికర ఆదాయం మునుపటి సంవత్సరం యూరో 184 మిలియన్ల కంటే గణనీయంగా తగ్గింది. క్షీణత ప్రధానంగా నిర్వహణ ఆదాయాల పరిణామం, సముపార్జనల నుండి గుడ్‌విల్‌పై బలహీనత కారణంగా ఏర్పడింది.

కడియం ఓ చీడ పురుగు.. మండిపడ్డ పెద్ది సుదర్శన్ రెడ్డి

వరంగల్, మార్చి 29:స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఓ చీడ పురుగు అని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో కడియం శ్రీహరి పదేండ్ల కాలంలో ఎన్నో పదవులు అనుభవించారు. ఆ గౌరవం కేసీఆర్ కల్పించారని సుదర్శన్ రెడ్డి తెల